

## నేటినుంచి శ్రీకల్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

మేళ్ళచెరువు మార్చి 11 ప్రభాతవార్త

స్థానిక మై హోంఇండస్ట్రీయస్ మహాసిమెంట్ శ్రీనగర్‌కాలనీలో వేంచేసియున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామివారి 25వ బ్రహ్మోత్సవ కార్యక్రమాలు శ్రీశ్రీశ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన జీయర్‌స్వామివారి పర్యవేక్షణలో చైర్మన్, రామానుజదాసులు డాక్టర్ జూపల్లి

2లో...


# నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

ఆదివారం 12, మార్చి 2023 | 16 పేజీలు






- పోలీస్ స్టేషన్లకు చేరిన ఇంటర్ ప్రశ్నాపత్రాలు
- జిల్లాలో 33 పరీక్షా కేంద్రాలు
- సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు
- జిల్లాలో 16,930 మంది విద్యార్థులు



### ఇంటర్మీడియట్ పరీక్షలకు..

# ఏర్పాట్లు పూర్తి

నడిగూడెం, ప్రభాతవార్త

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణకు అధికారులు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నారు. ఈ నెల 15 నుండి పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, పేపర్ కస్టోడియన్స్, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్‌ల నియామకం పూర్తి అయింది. డిఐఈవో జానపాటి కృష్ణయ్య సూర్యాపేట జిల్లా కేంద్రంలో చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్స్, స్క్వాడ్ బృందాలతో సమావేశం నిర్వహించి పరీక్షలు పకడ్బందీగా జరిపించాలని ఆదేశించారు. శుక్రవారం సిఎస్, డివోలకు ఆర్డర్స్‌ను అందజేశారు. ఈ క్రమంలో సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా ఆయా పరీక్షా

2లో...






2 లో..

## ఎదురు చూపులకు..

# చెక్



ప్రభాతవార్త-నల్లగొండ

ఇంతవరకు బస్టాండ్‌లో బస్సుల రాకపోకల గురించి కంట్రోలర్‌ను తెలుసుకుని ప్రయాణీకులు వేచిచూసేవారు. ఇక నుంచి ఆ అవసరం లేదు. బస్సు ఎక్కడుందో, ఎప్పుడు, ఏ సమయంలో వస్తుందో ఇట్టే తెలుసుకోవచ్చు. బస్సు మన వద్దకు రావడానికి ఎంత సమయం పడుతుందో అంచనా వేయవచ్చు. టిఎస్ ఆర్‌టిసి బస్ ట్రాకింగ్ యాప్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది.. ఇందులో బస్సులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అధికారులు పొందుపర్చారు. బస్సు ఎక్కడనుంచి

- బస్సు ఎక్కడుందో తెలుసుకునే అవకాశం
- అందుబాటులోకి 'బస్ ట్రాకింగ్ యాప్'



16లో...

### కొమ్మాయిగూడెంలో జోరుగా

# కల్తీపాల దందా

- అడ్డంగా దొరికినా కిమ్మనని సంబంధిత అధికారులు
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు

2లో...

## హత్య కేసును చేధించిన పోలీసులు

- అక్రమ సంబంధమే హత్యకు కారణం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 11:

త్రిపురారం మండలం అంజనపల్లి గ్రామంలో ఈనెల 5వ తేదీన జరిగిన హత్య కేసును పోలీసులు చేధించారు. శనివారం హాలియా





2లో...

# హైవేపై ప్రమాదాల నివారణకు చర్యలు

**జిల్లా ఎస్పీ అపూర్వరావు**

కట్టంగూర్, మార్చి 11 ప్రభాతవార్త

జాతీయ రహదారి 65 నెంబర్‌పై రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు జిల్లా ఎస్పీ కే.అపూర్వరావు తెలిపారు. ఇటీవల జిల్లా ఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆమె శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలం తీరుతెన్నులను, పోలీస్‌స్టేషన్‌లో సిబ్బంది పనితీరు

## ఇంటర్మీడియట్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజీ తరువాయి..)

కేంద్రాల పరిధిలోని పోలీస్ స్టేషన్లకు ఇంటర్ వార్షిక పరీక్షా ప్రశ్నాపత్రాల బండిల్స్ చేరాయి. శనివారం ఏ, సి సెట్ల ప్రశ్నాపత్రాల బండిల్స్‌ను చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ ఆఫీసర్లు తీసుకుని పోలీస్ స్టేషన్లలో భద్రపరిచారు. నేడు బి సెట్ ప్రశ్నాపత్రాల బండిల్స్ పోలీస్ స్టేషన్లకు చేరనున్నాయి. తీసుకున్న బండిల్స్‌ను పోలీస్ స్టేషన్లలో భద్రపరిచారు. జిల్లాలో 33 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలు జిల్లాలో 73 ఉన్నట్లు డీఐఈవో జానపాటి కృష్ణయ్య శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. 16,930 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు పేర్కొన్నారు. మొదటి సంవత్సరంలో 6727 మంది, ద్వితీయ సంవత్సరంలో 7089 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఒకేషన్‌లో ప్రథమ సంవత్సరంలో 1715 మంది, ద్వితీయ సంవత్సరంలో 1399 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. కోదాడలో 7, హుజూర్‌నగర్‌లో 2, తుంగతుర్తిలో 3, సూర్యాపేటలో 13, తిరుమలగిరిలో 2, నెమ్మికల్లులో 2, మఠంపల్లిలో 1, నడిగూడెంలో 2, నేరేడుచర్లలో 1 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయన్నారు. జిల్లా స్థాయిలో మూడు సిట్టింగ్ సా (క్వాడ్స్), రెండు ఫ్లయింగ్ సా (క్వాడ్స్) బృందాలు ఎప్పటికప్పుడు పరీక్షలను పర్యవేక్షించనున్నారు. ఇన్విజిలేటర్ల నియామకం పూర్తి అయింది. ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగుతుంది. అర్ధగంట ముందుగానే విద్యార్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. ఒత్తిడి లేకుండా ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని డీఐఈవో కృష్ణయ్య విద్యార్థులకు సూచించారు. ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు హాల్ టిక్కెట్లు ఇవ్వకు ంటే విద్యార్థులు ఫిర్యాదు చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లా స్థాయిలో మంచి ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు పరీక్షలు మంచిగా రాయాలని కోరారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సీఎస్, డీవోలు, ఇన్విజిలేటర్లు పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఆన్సర్ బుక్‌లెట్స్, ఓఎంఆర్ షీట్స్ తదితర మెటీరియల్ అంతా ఆయా కేంద్రాల సీఎస్, డీవోలకు అందజేశారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుంది. ఎలాంటి అవకతవకలు జరగకుండా పకడ్బందీగా పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు చేస్తున్నారు.

## ఎదురుచూపులకు చెక్

(మొదటి పేజీ తరువాయి..)

వస్తుంది. ఎంత సమయంలో బస్టాండ్‌కు చేరుకుంటుందో ప్రయాణీకులు తెలుసుకునేలా యాప్‌ను రూపొందించారు. ప్రయాణీకులు వెళ్లే రూటు, బస్ వివరాలు తెలుస్తాయి.

**సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి...**

బస్సుల్లో గ్లోబల్ పొజిషనింగ్ సిస్టం (జిపిఎస్) పరికరం అమర్చారు. దీంతో ప్రయాణీకులు బస్సు పూర్తివివరాలు తెలవాలంటే ముందుగా టిఎస్ ఆర్‌టిసి బస్ ట్రాకింగ్ యాప్‌ను తమ సెల్‌ఫోన్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఆ తర్వాత జిల్లా సర్వీసుపై క్లిక్‌చేసి, ఎక్కడి నుంచి ఎక్కడికి ప్రయాణం చేస్తారో వివరాలు టైప్ చేయాలి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 7 ఆర్‌టిసి డిపోలకు చెందిన రాజధాని, సూపర్ లగ్జరీ, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో ఈ పరికరాన్ని అనుసంధానించారు. దీంతో బస్సు ఎక్కడున్నది తెలుసుకోవచ్చు. త్వరలో పల్లెవెలుగు సర్వీసుల్లో ఈ విధానాన్ని అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రస్తుతం రిజర్వేషన్ అమలులో ఉన్న బస్సులకు మాత్రమే అందుబాటులో ఉంది.

**స్టీరింగ్ సమీపంలోని జిపిఎస్..**

బస్సులోపల డ్రైవర్ సీటు ముందున్న స్టీరింగ్ అతి సమీపంలో కింది భాగంలో పరికరం అమర్చారు. అత్యవసర మీట(స్విచ్)ను కూడా ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు. ఏదైనా బస్సు ప్రమాదం జరిగితే డ్రైవర్ లేదా ప్రయాణీకులు ఈమీటను నొక్కితే పరికరం ద్వారా ఆర్‌టిసి, పోలీసు అధికారులు, మెడికల్ సిబ్బందికి వెంటనే సమాచారం వెళ్తుంది. బస్సు వద్దకు సంబంధిత అధికారులు చేరుకునేలా దీన్ని రూపొందించారు. డ్రైవర్ కూర్చున్న సీటు పక్కనే అమర్చడంతో అత్యవసర సమయంలో ప్రయాణీకులు కూడా దీన్ని ఉపయోగివచ్చని అధికారులు చెబుతున్నారు. గతంలో ఈ టెక్నాలజీ బస్సుల్లో లేదు., అత్యవసర సమయంలో చరవాణిలో సంకేతాలు ఉంటేనే సమాచారం వెళ్లేది. ప్రస్తుతం ఈ జిపిఎస్ సిస్టం ద్వారా సమాచారం వెళ్తుంది.

## హైవేపై ప్రమాదాల నివారణకు చర్యలు

(మొదటి పేజీ తరువాయి..)

గురించి యస్.ఐ విజయ్‌కుమార్‌ను వివరాలు అడిగి తెలుసుకొని రికార్డులను పరిశీలించి నిర్వహణ తీరుపట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్‌లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని, క్రైమ్‌రేటును మరింత తగ్గించేందుకు కృషి చేయాలని, కేసులను త్వరితగతిన పూర్తిచేసి బాధితులకు తగున్యాయం జరిగేలా పనిచేయాలని ఆదేశించారు. హైవే వెంట ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రదేశాలను గుర్తించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి రోజు ప్రమాదాల నివారణకొరకు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు, ఓవర్ స్పీడ్, పరిమితికి మించి ప్రయాణించే వాహనాల పైన స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలన్నారు. దింగతనాలు జరగకుండా పగలు,రాత్రి గట్టి పెట్రోలింగ్ నిర్వహించాలని, గ్రామాలలో ప్రధాన కూడలిలలో సి.సి కెమెరాల ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు, వ్యాపార సముదాయాల నిర్వాహులకు అవగాహన పెంచాలని, ఆన్‌లైన్ సైబర్ నేరాల పట్ల ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ ప్రచారం చేయాలని ఆదేశించారు. హైవే వెంట అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా అక్రమ గంజాయి, పీడీఎస్ రైస్,జూదం లాంటి కార్యకలాపాల పైన అను నిత్యం నిఘా ఏర్పాటు చేసి నిత్యం తనిఖీలు నిర్వహించాలన్నారు. పగలు రాత్రి గట్టి పెట్రోలింగ్, బీట్లు నిర్వహించాలని బ్లూకోల్ట్స్, పెట్రో మొబైల్ పోలీసు సిబ్బంది అనుక్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ డయల్ 100 ఫిర్యాదులపై వెంటనే స్పందించి ఆపదలో ఉన్న వారిని తక్షణమే ఆదుకోవాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకంగా వ్యవహరించి బాధితులకు తగు న్యాయం జరిగేలా పోలీస్ సిబ్బంది పనిచేయాలని, సామాన్యుడు పోలీస్‌స్టేషన్‌కి వస్తే న్యాయం జరుగుతుంది అనే నమ్మకం కలగజేసేల పనిచేయాలని, అప్పుడే ప్రజలలో పోలీస్‌శాఖపైన నమ్మకం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వెంట నల్లగొండ డియస్‌పి వరాల నరసింహారెడ్డి, శాలిగౌరారం సిఐ రాఘవరావు, కట్టంగూర్ యస్ఐ దాచేపల్లి విజయ్‌కుమార్, పోలీస్‌స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

## హత్య కేసును చేధించిన పోలీసులు

(మొదటి పేజీ తరువాయి..)



అతన్ని ఎలాగైనా చంపాలని శ్రీనివాస్ ఈనెల 5వ తేదీన రాత్రి తన భార్య కంచగట్ల మీనాక్షితో తన భర్త ఇంట్లో లేదని పొలానికి వెళ్లాడని నగేష్‌ను ఇంటికి రావాలని ఫోన్ చేయించాడు. వెంటనే నగేష్ శ్రీనివాస్ ఇంటిలోకి అప్పటికే మాటు వేసిన శ్రీనివాస్ తన వెంట తెచ్చుకున్న నగేష్ కత్తితో నగేష్ మెడపై నరికాడు. దీంతో నగేష్ మంచంపై పడడంతో చనిపోలేదని భావించి భార్యభర్తలు ఇద్దరు కలిసి మెడకు తాడును చుట్టి హత్య చేశారు. చనిపోయాడని నిర్ధారించుకున్న తర్వాత అవరణలోని సెప్టిక్ ట్యాంక్ మూతను తొలగించి అందులో నగేష్ మృతదేహాన్ని పడేశారు. అటు తర్వాత ఆనవాళ్లు దొరకకుండా ఉపయోగించిన వస్తువులను దాచారు. రక్తం అంటిని బట్టలను సెప్టిక్ ట్యాంక్‌లో వేశారు. నగేష్ ఆచూకీ కోసం తన అన్న సతీష్ వెతికి జాడ తెలియకపోవడంతో సతీష్ ఈనెల 6వ తేదీన త్రిపురారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. మిసింగ్ కేసు నమోదు చేసి త్రిపురారం ఎస్ఐ. శోభన్‌బాబు అధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఈక్రమంలో మృతుడు నగేష్ శ్రీనివాస్ భార్య మీనాక్షితో మాట్లాడిన ఫోన్‌కాల్ అధారంగా అదుపులోకి తీసుకొని విచారణ చేయగా మీనాక్షితో నగేష్ అక్రమ సంబంధం పెట్టుకున్నాడని కక్షతో తాను తన భార్య కలిసి నగేష్‌ను చంపినట్లు నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు. హాలియా సిఐ గాంధీనాయక్ అధ్వర్యంలో శుక్రవారం పోలీసుల సమక్షంలో నగేష్ మృతదేహాన్ని సెప్టిక్ ట్యాంక్ నుంచి బయటకు తీసి మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రిలో పోస్టుమార్టం నిర్వహించారు. మృతుడు అన్న ఎర్రగొర్ల సతీష్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని నగేష్‌ను హత్య చేసిన శ్రీనివాస్‌ను అతనికి సహకరించిన భార్య మీనాక్షిని శనివారం అరెస్ట్ చేసి కోర్టులో రిమాండ్ చేశారు. నగేష్ మిస్టరీ కేసును చేధించిన హాలియా సీఐ గాంధీనాయక్, త్రిపురారం ఎస్.ఐ. శోభన్‌బాబు సిబ్బంది శ్రవణ్, రవి, రాము, శ్రీనివాస్‌లను డీఎస్పీ వెంకటగిరి అభినందించారు. సమావేశంలో హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్ పాల్గొన్నారు.

## నేటినుంచి శ్రీకళ్యాణ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవములు

(మొదటి పేజీ తరువాయి..)

రామేశ్వరరావు శ్రీకుమారి సారధ్యంలోఈనెల 12వ తేదీ ఆదివారం నుంచి 18వ తేది శనివారం వరకు పవిత్ర దైవ కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆలయ అర్చకులు, వేదపండితులు నల్లాన్ చక్రవర్తుల వెంకట ప్రసాదాచార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు శనివారం తెలిపారు. 12న నవకలశ స్నపనము, శ్రీవిశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురారోపణం, ధ్వజాదివాసం, 13న తిరువీధిఉత్సవం, ధ్వజారోహణం, సహస్రకమలార్చన, శ్రీవిష్ణుసహస్రనామపారాయణములు, భేరీపూజ, దేవతాఆహ్వానములు, 14న లక్ష కుంకుమార్చన, ఎదుర్కోళ్ల ఉత్సవం, హనుమాన్‌వాహనసేవ ఉత్సవం, 15న స్వామివారి కళ్యాణ మహోత్సవం, గరుడవాహనసేవ, 16న తిరువీధిఉత్సవం, ప్రణయ కలహోత్సవం, అశ్వవాహనసేవ, దోపుఉత్సవం, 17న రథోత్సవం, మహాపూర్ణాహుతి, చక్రస్నానం, శ్రీపుష్పయాగం, ద్వాదశ ఆరాధన, 18న అష్టోత్తర శతకలశాభిషేకములు, ఋత్విక్ సన్మానములు, ఈ కార్యక్రమాలతోపాటు ప్రతినిత్యం తిరుప్పావై అనుసంధానం, వేద ఇతిహాసపురాణ స్తోత్ర దివ్యప్రబంధన పారాయణములు, మూల మంత్రపఠనములు, నిత్య పూర్ణాహుతి, తీర్థప్రసాద వినియోగములు ప్రతినిత్యం జరుగుతాయని తెలిపారు. భక్తులంతా భక్తి శ్రద్ధలతో కళ్యాణ మహోత్సవ బ్రహ్మోత్సవాలలో పాల్గొని స్వామివారి, అమ్మవారి దయ, అనుగ్రహం పొందాలని కోరారు.

## నడిగూడెంలో తాగు నీటి సమస్య

### 20 రోజులుగా ఇబ్బందులు పడుతున్న జనం

### చోద్యం చూస్తున్న అధికారులు

నడిగూడెం, మార్చి 11 ప్రభాతవార్త



మండల కేంద్రమైన నడిగూడెంలో పలు వీధుల్లోని ప్రజలు తాగు నీటి సమస్యతో నానా అవస్థలు పడుతున్నారు. అధికారులకు తెలియవర్చినప్పటికీ స్పందన కొరవడిందని వాపోతున్నారు. మండల కేంద్రంలోనే ఈ రకమైన తాగు నీటి సమస్య ఉంటే మిగతా గ్రామాల పరిస్థితి ఎలా ఉందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. నడిగూడెంలో రెండు మిషన్ భగీరథ ట్యాంకులు ఉన్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఒక ట్యాంకు నిరుపయోగంగా ఉండగా మరొక ట్యాంకు నుండి నీటి సరఫరా జరగని పరిస్థితి నెలకొంది. మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని చర్చించుకోవడం తప్ప సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. పలు వీధుల్లో 20 రోజులుగా నీటి సరఫరా జరగకపోవడానికి కారణాలు లేకపోలేదు. విద్యుత్ మోటార్లు కాలిపోతుండడంతో ఎన్నిసార్లు మరమ్మత్తులు చేయించాలని గ్రామపంచాయితీ సిబ్బంది అంటున్నారు. మరమ్మత్తులు చేయించగానే ఒక్క రోజు పనిచేయగానే లోవోల్టేజి కారణంగా విద్యుత్ మోటార్ కాలిపోతుందని సిబ్బంది అంటున్నారు. 20 రోజుల వ్యవధిలో ఐదు పర్యాయాలు మరమ్మత్తులు జరిపించామని అయినప్పటికీ కొలిక్కి రావడం లేదని సిబ్బంది పేర్కొంటున్నారు. దీంతో తాగు నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ మోటార్లను మరో ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలోకి లైన్ మార్చితే తప్ప సమస్య పరిష్కారం కాదని వారు పేర్కొంటున్నారు. ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. దీంతో సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఎండలు తీవ్రమవడంతో భూగర్భ నీటి మట్టాలు అడుగంటుతున్నాయి. ఇళ్లల్లో ఉన్న బావులు, బోర్లలో కూడా నీటి మట్టం తగ్గుతుంది. దీంతో ప్రజల ఇబ్బందులు పెరుగుతున్నాయి. మరో వారం ఏ పది రోజులు గడిస్తే సమస్య జటిలం కానుంది. మిషన్ భగీరథ ట్యాంకుల నుండి నీటి సరఫరా సక్రమంగా జరిగితే కొంత మేరకు ప్రజలు ఉపశమనం పొందనున్నారు. పరిస్థితులను గమనిస్తే ఇప్పట్లో భగీరథ ట్యాంకుల నుండి నీటి సరఫరా జరిగేలా కనిపించడం లేదు. ఎంతో మంది ఇళ్లకు ట్యాపులను ఏర్పాటు చేసుకుని నీళ్లు వస్తున్నాయా అనే విషయమై రోజు రెండు, మూడు సార్లు చూసుకోవాల్సి వస్తుంది. మండల కేంద్రంలో సంబంధిత శాఖ అధికారులు ఉన్నప్పటికీ పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోరు మరమ్మత్తులు జరిపించి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పడాల ముత్యాల్ మెమోరియల్ హైస్కూల్‌లో ఘనంగా వార్షికోత్సవం

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాలు మెమోరియల్ హై స్కూల్‌లో శనివారం వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఇంగ్లీష్ ఫెస్టివల్, స్నాతకోత్సవం నిర్వహించారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులకు, సర్టిఫికెట్లు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్స్ పడాల శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఇంగ్లీష్ ప్రోగ్రాం ద్వారా పిల్లలలో ఇంగ్లీష్ బాషపైన పట్టు ఏవిధంగా సాధించాలని బాషలో ఎలాంటి తప్పులు లేకుండా ఎలా మాట్లాడాలని, ఈ కార్యక్రమం ద్వారా పిల్లలు చాలా చక్కగా వివరించారని అన్నారు. విద్యార్థులు ప్రతిభ పాటవాలను ప్రదర్శించడం పట్ల కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జంగిటి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డి, ఉపాధ్యాయులు సౌజన్య, భాగ్య, సునీత, రామలీల, లక్ష్మి, లాస్య, గణేష్, శ్రీనివాస్, మల్లేష్, ఫిరోదోస్, అరుణ, సుమని, సుష్మ, రేణుక, పావని, సంధ్య, కావ్య, కల్పన, పూజ, గిరిజ, వాణి, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలు, చైన్ స్నాచింగ్స్ జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

తుర్కపల్లి (ప్రభాతవార్త):



తుర్కపల్లి మండలంలో దొంగతనాలు, చైన్ స్నాచింగ్స్ జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ రాఘవేందర్ గౌడ్ తెలియజేశారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ.. యాదాద్రి భువనగిరి జిల్లాలో వివిధ మండలాలలో చైన్ స్నాచింగ్స్, దొంగతనములు జరుగుతున్నాయని, వీటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైన మన గ్రామాలలో సంచరించుతున్నట్లయితే అట్టి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాలని కోరారు. ఒంటరిగా నడిచే మహిళలు గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గ్రామాలలోని సర్పంచులు, పెద్దమనుషులు బాధ్యతగా తీసుకొని ఇట్టి నేరాలను గురించి గ్రామాలలోని ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.

# కారోబార్ సంఘ అధ్యక్షులు నాగరాజు మాతృమూర్తికి ఘననివాళి

మోత్కూరు, (ప్రభాతవార్త :



మండలంలోని దాచారం గ్రామానికి చెందిన కారోబార్‌ల సంఘం మోత్కూరు మండల అధ్యక్షుడు సూరారం నాగరాజు తల్లి సూరారం వెంకటమ్మ శుక్రవారం రాత్రి మరణించింది. ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు కర్నేజ్యోతి వీరేశం మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. తక్షణ సహాయంగా రూ.10వేల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ మంగపట్ల ధనమ్మ మల్లయ్య, వార్డు సభ్యులు భీమనబోయిన మల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ అన్నారం అంజయ్య, గ్రామ యువకులు కప్పల రవి, జలా అశోక్, ముక్కామల అంజయ్య, గుండు నారాయ్య, భీమనబోయిన మహేష్, చిల్లర మల్లయ్య, తాటిపాముల మహేందర్, సూరారం సైదులు, సూరారం స్వామి, తొగరు రఘుపతి, మర్రి లింగయ్య, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# మెరుగైన సమాజం కొరకు....

## అత్యుత్తమ పరిశోధనలకు యూనివర్సిటీలు కేంద్ర బిందువు కావాలి

నల్లగొండ టౌన్, మార్చి 11 (ప్రభాతవార్త

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం నల్లగొండ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సోషల్ సైన్స్ రీసెర్చ్, ఐసిఎస్ఎస్ఆర్, దక్షిణ ప్రాంతీయ కేంద్రం ఎస్ఆర్‌సి సంయుక్త ఆధ్వర్యంలో సామాజిక శాస్త్రాల పరిశోధకులు, యువ అధ్యాపకులకు పరిశోధన పద్ధతులపై నిర్వహిస్తున్న మూడు రోజుల వర్క్‌షాప్‌ను ఎంజియు ఉపకులపతి ఆచార్య గోపాల్‌రెడ్డి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి ఉపయుక్తమైన పరిశోధనలు విశ్వవిద్యాలయాల నుండి రావాల్సిన అవసరం ఉందన్నారు. త్వరితగతిన మారుతున్న సామాజిక పరిస్థితులను ఆకలింపు చేసుకుని వాటిపై క్షుణ్ణమైన అధ్యయనాలు జరగడం ద్వారా



సమాజానికి మేలు జరుగుతుందన్నారు. విద్య, వైద్యం, పర్యావరణం, వ్యాపారం, కుటుంబ మానవ సంబంధాలలో జరుగుతున్న మార్పులను అధ్యయనం చేయడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందన్నారు. యువ అధ్యాపకులు తమ పరిశోధనల పట్ల స్పష్టమైన అవగాహనతో బాధ్యతతో మెలగాలని సూచించారు. పరిశోధన పత్రాలను సైతం యుజిసి గుర్తించి జర్నల్స్‌లో మాత్రమే ప్రచురించాలని సూచించారు. పరిశోధనల్లో నైతిక ప్రమాణాలు తప్పకుండా పాటించినప్పుడే సమాజానికి మేలు జరుగుతుందన్నారు. సామాజిక శాస్త్రాల్లో మెరుగైన పరిశోధనలు నేటి సమాజానికి ఎంతో అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆచార్య సుధాకర్‌రెడ్డి, జాకబ్ కల్లె, డాక్టర్ అనురాధారెడ్డి ఒడ, ఆకుల రవి, డాక్టర్ అంజిరెడ్డి, మిర్యాల రమేష్, అధ్యాపకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

మోత్కూరు, (ప్రభాతవార్త :



దాచారం గ్రామానికి చెందిన సూరారం వెంకటమ్మ శుక్రవారం రాత్రి మృతిచెందిగా విషయంలో గ్రామ సర్పంచ్ అండం రజితరాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్య క్షులు కడమంచి వస్తాద్ మృతిరాలి కుటుంబాన్ని పరామర్శించి, మృత దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ అండం రజిత రాజిరెడ్డి వెంకటమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి రూ.5వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మంగపట్ల మల్లయ్య, మాజీ సర్పంచ్ జినుకల మల్లయ్య, మాజీ ఉపసర్పంచ్ కప్పల లింగయ్య, బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు జినుకల యాదగిరి బోనుగ నరేందర్‌రెడ్డి, దబెటి సుధాకర్, మర్రి లింగయ్య, శ్రీరాములు, యాదగిరి, జలా నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కూరెల్లలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం

ఆత్మకూరు(ఎం) (ప్రభాతవార్త:



జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కూరెల్లలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం జరిగింది. ప్రధానోపాధ్యాయులుగా అమూల్య, విద్యాశాఖ మంత్రిగా ఆర్.గౌతమి, విద్యాశాఖ కమిషనర్‌గా ఉజ్వల, ఎమ్మెల్యేగా ఉష, ఎంపీగా అనిల్, కలెక్టర్‌గా ఉమా, అడిషనల్ కలెక్టర్‌గా నవ్య, డీఈవోగా జోష్న, ఎంపీపీగా మానస, జెడ్పీటీసీగా శివకుమార్, ఎంఈఓగా సౌమ్య, సర్పంచ్‌గా పవిత్ర, ఎస్ఎంసీ చైర్మన్‌గా కృష్ణ, ఉపాధ్యాయులుగా స్నేహ, రోహిత, నందిని, పిఈటీలుగా జాన్‌ప్రసాద్, మనోజ్, కృష్ణ, ప్రసాద్‌లు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాస రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపిటిసి పల్లె ఎల్లయ్య

తిప్పర్తి, మార్చి11, (ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని శనివారం బిసి కాలనీలో సిసి రోడ్డు పనులు గ్రామస్తులు కలిసి ఎంపిటిసి పల్లె ఎల్లయ్య పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కొరకు నల్లగొండ పార్లమెంట్ సభ్యులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి నిధులతో పనులు ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జాన్‌రెడ్డి, లక్ష్మయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపిపిల ఫోరం జిల్లా అధ్యక్షులు మంచికంటి వెంకటేశ్వర్లు

గుర్రంపోడ్, మార్చి11, (ప్రభాతవార్త:



గుర్రంపోడ్ మండలం జూనుతుల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల యువజన నాయకులు వాకిటి చక్రవర్తి తమ్ముడు వాకిటి నరేష్ మహేశ్వరి వివాహ మహోత్సవం జూనుతుల గ్రామంలో జరుగగా అట్టి వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి రామగిరి చంద్రశేఖర్ రావు, ఉపాధ్యక్షులు వెలుగు రవి, యువజన అధ్యక్షులు కుప్ప పృద్వీరాజు, మాజీ సర్పంచ్ లింగంపల్లి వెంకటయ్య, మండల యువజన నాయకులు బొడ్డుపల్లి జగదీష్, బొల్లం నరసింహ, మారపాక వెంకటయ్య, బొమ్ము సహదేవులు, బొల్లం కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నివాసాల్లో టవర్ ఏర్పాటును ఉప సంహరించుకోవాలి

చౌటుప్పల్, మార్చి 11 (ప్రభాతవార్త



చౌటుప్పల్ పట్టణంలోని 17,18వ వార్డుల్లో తుమ్మల శ్రీనివాస్‌రెడ్డి ఇంటిపైన సుమిత్ డిజిటల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ వారు ఏర్పాటు చేస్తున్న టవర్ పనులను వెంటనే నిలుపుదల చేయాలని కోరుతూ శనివారం ఆయా వార్డు కౌన్సిలర్లు గోపగోని లక్ష్మణ్‌గౌడ్, కాంసెట్టి శైలజ భాస్కర్ గుప్తా, కాలనీ వాసులు పెద్దగోని రమేష్‌గౌడ్, తడక చంద్రకిరణ్, బీమిడి రాంరెడ్డి, మెట్టు రామచంద్రారెడ్డి, శశికాంత్, కాసోజు కిరణ్, ఇట్టగోని మురళి, దోటి శివ తదితరులు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజుకు సమర్పించిన వినతిపత్రంలో కోరారు.

**PUBLIC NOTICE**

The General Public is hereby informed that, my client intends to purchase farm land admeasuring Acres 0.15 Guntas situated at Anajipur Village, Bhuvanagiri District T.S. and bounded by North: 20 feet Road, South: Neighbour Land West: Neighbour Land East: Smt. G.Lakshmi Kasturi, from its owner Mr. Kandagatla Vijay Kumar R/o H.No.1-8-32/38, Bapu bagh Colony, Minister Road, Secunderabad 500003, Telangana State. If any person or persons or any financial institution(s), or banks has/have any objection, right, title, interest or claim in respect to the above said property, they shall contact the undersigned with relevant original documents in support of their claim, if any, within seven (7) days from the date of this notice, failing which my client will proceed with the sale transaction by getting the Sale Deed executed.

Sd/-K.ANOOP KUMAR,
BHAGWANDAS JHWAR
K.YASASWINI, S.ANURADHA,
ABHIJAY JHAWAR,
K.ANSHUL SINGH, Advocates
Office at: 3-6-313,
Basheerbagh,
Hyderabad- 500029.
Cell No.9849190227.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం

## ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్



మోతె, మార్చి 11, ప్రభాతవార్త:
సంక్షేమ పథకాల అమల్లో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శం అని శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శనివారం మోతె మండలం సర్వారం గ్రామానికి చెందిన గిలకత్తుల బుచ్చి రాములు రూ.56,000 మేకరబోయిన ఉప్పమ్మకు 58,000 మట్టపల్లి చినగురవయ్య రూ.50,000, హాళావత్ పద్మ 20,000, వడ్డే మల్సూర్‌కు రూ.60,000, చరమర్ల గోపయ్యకు 60,000లకు సీఎం సహాయ నిది నుంచి మంజూరైన చెక్కును బాధితులకు ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అద్యక్షులు శీలం సైదులు, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సర్పంచి ఇందిరా పురుషోత్తం, ఎంపీటీసీ మేకల ఉపేంద్ర శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షులు పల్సు మల్సూర్ గౌడ్, మండల నాయకులు జానీపాషా, మిక్కిలినేని సతీష్, మాజీ సర్పంచ్ గురుకృష్ణ, బీఆర్ఎస్ నాయకులు ఉపేందర్, గ్రామ పాలకవర్గ సభ్యులు శ్రీదర్, జ్యోతి సీతారామయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలంటూ నిరసన



తుంగతుర్తి, మార్చి 11, ప్రభాతవార్త:
ఎమ్మెల్సీ కవితా ఆత్మాభిమానాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడిన బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన చేపట్టారు. అనంతరం బీజేపీ రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి, బీజేపీకి, బండి సంజయ్‌కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. మహిళలను కించపరిచే విధంగా మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. చట్టాన్ని గౌరవించి ఈడీ విచారణకు హాజరైన కవితపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలన్నారు. ఈ మేరకు బండి సంజయ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాలు ఎంపీటీసీ చెరకు సృజన, మాజీ ఎంపీటీసీ కాంతమ్మ, విమల, అరుణ, పద్మ, వెంకటమ్మ, బీఆర్ఎస్ మండల పార్టీ అద్యక్షులు తాటికొండ సీతయ్య, ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, పట్టణ అద్యక్షులు గోపగాని శ్రీనివాస్, దీప్లా నాయక్, మధు, మల్లేష్, రవికుమార్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే

మోతె, మార్చి 11, ప్రభాతవార్త:




మండల పరిధిలోని సర్వారం గ్రామానికి చెందిన టీఆర్ఎస్ పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి వడ్డే వీరయ్య కుమారుడు వివాహ మహోత్సవంలో శాసనసభ్యులు బొల్లం మల్లయ్యయాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శీలం సైదులు, మాజీ ఎంపీపీ ఆరె లింగారెడ్డి, జిల్లా నాయకులు ఏలూరి వెంకటేశ్వరరావు, సర్పంచి ఇందిరా పురుషోత్తం, ఎంపీటీసీ మేకల ఉపేంద్ర శ్రీనివాస్, గ్రామశాఖ అద్యక్షులు పల్సు మల్సూర్ గౌడ్, మండల నాయకులు జానీ పాషా, మిక్కిలినేని సతీష్, మాజీ సర్పంచ్ గురుకృష్ణ, ఉప్పల మదు యాదవ్, టీఆర్ఎస్ నాయకులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబోమ్మ దహనం చేయడం బీఆర్ఎస్ నాయకుల అవివేకం

తుంగతుర్తి, మార్చి 11, ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ దిష్టిబొమ్మను బీఆర్ఎస్ నాయకులు దహనం చేయడం వారి అవివేకానికి నిదర్శనమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శనివారం మండల కేంద్రంలోని విలేకరి సమావేశంలో మాట్లాడుతూ లిక్కర్ స్కాంలో కవిత విచారణ అంశం నుండి ప్రజల దృష్టి మరలించేందుకే బీఆర్ఎస్ పార్టీ నాయకత్వం కొత్త ఎత్తుగడ వేసిందని అన్నారు. బీజేపీ పార్టీ ఎప్పుడు మహిళలు గౌరవిస్తుందని అన్నారు. మూడు రోజుల క్రితం బండి సంజయ్ మాట్లాడిన మాటలను వక్రీకరించారని ఆరోపించారు. కవిత ఎంపీగా ఉండి ఎమ్మెల్సీగా ఉండి మహిళల హక్కుల గురించి ఏనాడు మాట్లాడలేదని ఈరోజు తన తప్పును కప్పించుకోవడడానికి మహిళల హక్కుల కోసంం రిజర్వేషన్ల కోసం మాట్లాడడం విడ్డూరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గాజుల మహేందర్, నాయకులు ఉప్పుల లింగయ్య, అంబటి రమేష్, కత్తుల నరేష్, నారాయణ, దాసు నాగరాజు, బొంకురి నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# సంజయ్ పద్దతి మార్చుకోవాలి

నూతనకల్, మార్చి 11, ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బీజేపీ రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ చేసిన వాఖ్యలు సరికావు అని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి బీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు మున్న మల్లయ్యయాదవ్ లు అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచును కించపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యానాలు చేయడం బీజేపీకి సరికాదని అన్నారు. వెంటనే కవితకు సంజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి సర్పంచులు ఫోరం అద్యక్షులు చూడి లింగారెడ్డి, మండల నాయకులు పన్నాల మల్లారెడ్డి, బద్దం ప్రశాంత్, సైదిరెడ్డి, గోరుగంటి రామకిషన్‌రావు, శంకర్ నాయక్, సురేందర్ నాయక్, నాగునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలి

నూతనకల్, మార్చి 11, ప్రభాతవార్త:
సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను విజయవంతం చేయాలని ఎంపీపీ భూరెడ్డి కళావతి సంజీవరెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 13వ తేదీన మండల కేంద్రంలోని సాయిరాం ఫంక్షన్ హాల్లో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్



హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బంజారా నాయకులు ఉద్యోగస్తులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసీ కందాల దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి, చూడి లింగారెడ్డి, శంకర్ నాయక్, ఉషా రామ్ కిషన్‌రావు, టీఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు మున్న మల్లయ్యయాదవ్, బద్ద ప్రశాంత్, సురేందర్‌నాయక్, నాగునాయక్, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న జరిగే సంతు సేవాలాల్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

తుంగతుర్తి, మార్చి 11, ప్రభాతవార్త:
ఈ నెల 13న జరిగే నూతనకల్ మండల కేంద్రంలో జరిగే తుంగతుర్తి నియోజకవర్గ సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 284 జయంతి ఉత్సవ వేడుకలను జయప్రదం చేయాలని మండల గిరిజన నాయకులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాల్గొని వారు మాట్లాడారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, స్థానిక శాసనసభ్యులు డా. గాదరి కిషోర్‌కుమార్ హాజరు అవుతున్నారని వారు అన్నారు. కావున మండల పరిధిలోని వివిధ గ్రామాల గిరిజన ప్రజాప్రతినిధులు సర్పంచులు ఎంపీటీసీలు వార్డు మెంబర్లు గిరిజన మహిళలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు దీప్లా నాయక్, నాయక్ లకావత్ యాకునాయక్, ఈరోజి గుగులోతు వెంకన్న, రాములు నాయక్, పూర్ణ నాయక్,తో పాటు మండల గిరిజన సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

# జెడ్‌పీటీసీ దావుల వీరప్రసాద్‌కు ఆహ్వానం


అర్వపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:



ఈ నెల 12, 13 తేదీలలో తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో జరిగే లింగమంతుల స్వామి పండగకు రావాలని కోరుతూ శనివారం జడ్పిటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో తొండ గ్రామ యాదవ్ సంఘం నాయకులు, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ వాణి శ్రీకాంత్‌రాజ్

అర్వపల్లి, మార్చి 11, ప్రభాతవార్త:



మండల పరిధిలోని పలు కార్యక్రమాల్లో శనివారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్ రాజు పాల్గొన్నారు. మండల కేంద్రం శివారులోని హజ్రత్ ఖాజా నసీరుద్దీన్ బాబా దర్గాను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అర్వపల్లికి చెందిన కనుక మల్లేష్ కూతురు వివాహానికి హాజరై వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు బైరబోయిన సైదులు, తునికి బద్రి గౌడ్, తన్నీరు మహేష్, ఆచారి పోతరాజు, సురేష్, లింగంపల్లి సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

వలిగొండ, ప్రభాతవార్త :



పట్టణంలోని మల్లెపల్లికి చెందిన సింగారం భాస్కర్‌కు రూ.28వేలు యారశోభారాణి రూ.12వేలు చెక్కులు ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరు కాగా శనివారం పట్టణ పార్టీ అధ్యక్షులు ఎమ్మె లింగస్వామి లబ్దిదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో బుంగమట్ల సుధాకర్, యార శ్రీశైలం, ఇలూప నర్సింహా, పల్లెర్ల రాంచందర్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పదవికి రాజయ్య రాజీనామా చేయాలి: నీలం పద్మ

*ఆలేరు, మార్చి 11, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ శాసనసభ్యులు తాటికొండ రాజయ్య రాజీనామా చేయాలని రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఇంచార్జి కోఆర్డినేటర్ నీలం పద్మ డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ గాంధీ నగర్‌లో ఇందిరా కాంగ్రెస్ భవనం వద్ద తాటికొండ రాజయ్య దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జనగాం జిల్లా దర్మసాగర్ మండలంలోని జానకిపురం సర్పంచ్ కురసపేల్లి నవ్యను తన కోరిక తీర్చాలని లైంగికంగా వేధించాడని మహిళా కాంగ్రెస్ తీవ్రంగా ఖండించారు. నీలం పద్మా సర్పంచ్ నవ్యతో చరవాణిలో మాట్లాడి సమస్యను అడిగి తెలుకుని తన దగ్గరికి రాకుంటే గ్రామానిక వచ్చిన నిధులను నీకు ఇవ్వను అంటూ సర్పంచ్ మానసికంగా దుర్భాషలాడుతూ సర్పంచ్ నువ్వేను



ఎమ్మెల్యే రాజయ్య అనేక ఇబ్బందులకు గురి చేశాడని చెప్పారు. కొంత మంది బీఆర్ఎస్ నాయకులు కూడా రాజయ్య కోరిక తీర్చాలంటూ సర్పంచ్ నవ్యకు పోన్ చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నారని బోరుణ విలపించినట్లు ఆమె తెలిపారు. ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచ్‌పై లైంగిక వేధింపులకు పాల్పడిన ఎమ్మెల్యే రాజయ్యను ఎమ్మెల్యే పదవి నుండి రాష్ట్ర ప్రభుత్వం వెంటనే భర్తరన్ చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. నవ్యకు మహిళాలోకం అండగా ఉండాలని పిలుపునిచ్చారు. మహిళలోకానికి బే షరతుగా ఎమ్మెల్సీ కవిత మహిళా మంత్రులు మహిళా ఎమ్మెల్యేలు నవ్యకు క్షమాపణ చెప్పాలని అన్నారు. లేకుంటే తెలంగాణ మహిళలు అందరూ రోడ్లపై బయట తిరగవదాని లేదంటే తరిమి కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ప్రెసిడెంట్ పుస్తకాల కవిత, హైదరాబాద్ ప్రెసిడెంట్ తైనీస్ సుల్తానా దేవి లక్ష్మీ, రోజి తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌పై చర్యలు తీసుకోవాలి

*నార్కట్‌పల్లి, మార్చి , ప్రభాతవార్త*



బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కరీంనగర్ ఎంపి బండి సంజయ్ తమ ప్రియతన నాయకురాలు ఎమ్మెల్సీ కె.కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ తనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బండిపై ఫిర్యాదు చేశారు మండల బిఆర్ఎస్ నాయకులు .శనివారం మండల కేంద్రంలోని రక్షకభట నిలయంలో ఈ మేరకు ఫిర్యాదును అందజేస్తూ తెలంగాణ ఆడపడుచు , ఎమ్మెల్సీ పదవిలో ఉన్న మహిళపై అనుచిత ఆరోపణలు చేయడం సరికాదని ,చట్టపరమైన చర్యలు తప్పక చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో తొండల ‘వాయి సర్పంచ్ బింగి కొండయ్య, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, నాయ కులు వేముల నర్సింహ్మా, ముంత వెంకన్న, గడ్డం పశుపతి, కొరివి శివరాం, పన్నాల కృష్ణారెడ్డి, జిల్లా పృధ్వి, మాదాసు నర్సింహ్మా, బోడ శంకర్, మురళి, ముక్కిరి మహేశ్, జెనిగె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వారి కళ్యాణోత్సవం

## బ్రహ్మోత్సవాలలో నాయకుల ప్రత్యేక పూజలు

*నార్కట్‌పల్లి, మార్చి , ప్రభాతవార్త*



మండలంలోని అతి పురాతనమైన వైష్ణవ క్షేత్రం అక్కెపల్లి గ్రామంలోని శ్రీ సాలగ్రామ వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి వార్షిక అధ్యయన బ్రహ్మోత్స వాలలో భాగంగా స్వామి అమ్మవార్ల తిరు కళ్యాణ మహోత్స వం అత్యంత వైభవంగా నిర్వహించారు.స్వామి వారి కళ్యాణోత్స వంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు నల్లగొండ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి మరియు నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్యాలు,స్థానిక నాయకులు,కార్యకర్తలు.వారిని ఆలయ అర్చకులు మరియు పాలక మండలి సభ్యులు స్వామి వారి శేష వస్త్రాలతో సత్కరించి వేదాశ్వీచనాలు అందజేశారు.అనంతరం ఎంపిటిసి శిరబోయిన సావిత్రి కుమారస్వామి నూతన గృహప్రవేశానికి హాజరయి వారికి అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణ, గ్రామస్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రఘునాధపురం మండల ఏర్పాటు న్యాయమైన కోరిక

*రాజాపేట ప్రభాతవార్త:*




రాజాపేట మండలంలోని రఘునాధపురం గ్రామాన్ని మండలం ఏర్పాటుగా ప్రభుత్వం పరిపాలన దిశగా పరిసర ప్రాంతగ్రామాల ప్రజల పరిపాలన సౌలభ్యం మేరకు గెజిట్‌ను విడుదల చేయాలని కోరుతు శనివారం 214వ రోజు చుట్టు ఉన్న గ్రామ ప్రజలు సమక్షంలో మహిళలు, యువకుల పెద్దలు పాల్గొన్నారు. బల్ల కౌసల్య, గంజి పాండు, బింగి లక్ష్మిపతి, గుర్రం చంద్రమౌళి, భోగ ఆంజనేయులు, బుడిగే లక్ష్మీనర్స్, చల్లూరి చిన్న పోచయ్య, కలకుంట్ల కొమురయ్య, బండరి రాజు, బందెల యదగిరి, కటకం నగేష్, గోట్టిపాముల శ్రీనివాస్, గుర్రం సిద్దిరములు, లెల్లెపటి పాపిరెడ్డి, లెల్లెపాటి నర్సిరెడ్డి, ఎలగందుల శ్రీనివాస్, బల్ల నరహరి, ఎస్‌కే.హుసేన్, పాము సత్తయ్య, ఆడెపు శ్రీశైలం కొనసాగుతున్న రిలే నిరాహారదీక్షలు మండల ఏర్పాటే లక్ష్యంగా దీక్షలలో అన్ని గ్రామాల అఖిల పక్ష నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీగా బాధ్యతలు చేపడుతున్న దేశపతి శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు

## -ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తిపాటి మంజుల

*రాజాపేట ప్రభాతవార్త:*



ఎమ్మెల్సీగా బాధ్యతలు చేప డుతున్న దేశపతి శ్రీనివాస్‌కు ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, బ్రహ్మణ సేవా వాహిని యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షురాలు పత్తిపాటి మంజుల శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ సాంస్కృతిక పోరాటా సారధి, సిద్దిపేట ముద్దుబిడ్డ దేశపతి శ్రీనివాస్ ఎమ్మెల్సీ బాధ్యతలు అప్పగిస్తున్న సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులు పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

*నార్కట్‌పల్లి, మార్చి , ప్రభాతవార్త*



విద్యార్థులు, విధ్యార్థి విభాగం నాయకులు బిఆర్ఎస్ పార్టీని క్షేత్ర స్థాయినుండి బలోపేతం చేయడానికి కృషి చేయాలని నకిరేకల్ మాజి శాసన సభ్యులు వేముల వీరేశం అన్నారు.శనివారం మండల విద్యార్థి విభాగం నాయకులు తొండల్‌వాయి గ్రామానికి చెందిన బింగి శంకర్ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తలెఇపి మాట్లాడారు.కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బింగి కొండయ్య, నాయకులు బింగి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ స్వామివారిని దర్శించుకున్న హైకోర్టు జడ్జి

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారిని శనివారం హైకోర్టు జడ్జి అభిషేక్ రెడ్డి కుటుంబ సభ్యులతో విచ్చేసి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. నలగొండ జిల్లా జడ్జి తిరుపతి స్వామి వారిని దర్శించు కున్నారు. వారికి అర్చకులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ అధికారులు లడ్డు ప్రసాదం అందించారు.

# సహచరునికి అండగా యునియన్ నాయకులు

*నార్కట్‌పల్లి, మార్చి , ప్రభాతవార్త*



తమ సహరచుడు అనుకోకుండా ప్రమాదాల పాలవడంతో సంఘ సభ్యులంతా ఒక్కటై అతనికి ఆర్ధికంగా, హార్ధికంగా తోడు నిలిచారు. విషయానికి వస్తే రోజువారి జవనోపాధి కొరకు విద్యుత్ మరమ్మత్తులు చేసుకుంటూ కుటుంబాన్ని నడిపిస్తున్న బత్తిని రవి ఇటీవలి తన విధి నిర్వహణలో ప్రమాదానికి గురై తీవ్రగాయాలపాలయ్యాడు.కాగా విషయం తెలుసుకున్న నార్కట్‌పల్లి ప్రైవేటు ఎలక్ట్రిషియన్ వర్కర్స్ యునియన్ తరఫున రూ.35,000/- రూపాయల ఆర్ధిక సహాయాన్ని ఇంటివద్ద ఉండి విశ్రాంతి తీసుకుంటున్న రవిని కలిసి పరామర్శించి అందజేశారు.తనకు ఎటువంటి అవసరము వచ్చినా మేమున్నామని వారు భరోసా అందజేశారు.

# గుర్తు తెలియని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండండి: ఎస్ఐ ఎండి ఇద్రీస్ అలీ

*ఆలేరు, మార్చి 11, ప్రభాతవార్త:*



అపరిచిత గుర్తు తెలియని వ్యక్తుల పట్ల ఆలేరు మండల, పట్టణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ ఎండీ ఇద్రీస్ అలీ చెప్పారు. శనివారం ఆలేరు పోలీస్ స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని పలు ప్రాంతాలలో గుర్తు తెలియని దుండగులు వరుస చైన్ స్నాచింగ్‌లు, దొంగతనాలకు పాల్ప డుతున్నారనే సమాచారం ఉందని, అదేవిధంగా గ్రామ పెద్దల సమావేశం ఏర్పాటు చేసి గ్రామ ప్రజలకు సంబంధిత ప్రజాప్రతినిధులు పలు సూచనలను తెలియజేయాలని అన్నారు. అత్యవసర సహాయం కోసం డయల్ 100కు పోన్ చేస్తే తక్షణ సహాయం అందుతుందని ఈ సందర్భంగా ఎస్ఐ ఇద్రీస్ పేర్కొన్నారు.

# పేదలకు స్వంత ఇంటి కలను నెరవేర్చాలి

*నార్కట్‌పల్లి, మార్చి , ప్రభాతవార్త*

తమ పేదరికం కారణంగా స్వంత ఇంటి కలను కూడా కనలేనటువంటి నిరుపేదలకు 1999లోనే గృహలక్ష్మి పథకంలో భాగంగా అక్కెనపల్లి గ్రామంలో స్వంత ఇంటికి గాను నివాస స్థలాలను ఎంపిక చేపిన లబ్దిదారులకు ,సంబంధిత ఇళ్ళ పట్టాలను వెంటనే అందజేయాలని వారి సొంతింటి కలను నెరవేర్చాలని మాజి ఎంపిటిసి ఎఫ్ సి ఎస్ డైరెక్టర్ కొమ్ము యాదయ్య ఒక ప్రకటనలో ప్రభుత్వాని ్ర కోరారు.

## అక్రమాలకు పాల్పడుతున్న ప్రజాప్రతినిధులు

**.....పోలే విష్ణు**

*చింతపల్లి ,మార్చి11,ప్రభాతవార్త:*

ప్రజా ప్రతినిధుల, అధికారుల కబంధహస్తాల్లో పోలీస్ స్టేషన్లు ఉన్నాయని, అధికార పార్టీ అక్రమ చర్యలకు సహకరించకపోతే బదిలీలా అంటూ బహుజన సైన్యం రాష్ట్ర అధ్యక్షుడు ,హైకోర్టు న్యాయవాది పోలే విష్ణు అన్నారు. చింతపల్లి మండల కేంద్రంలో శనివారం బహుజన సైన్యం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక అధికార అగ్రకుల ప్రజా ప్రతినిధులు ఏకమై అక్రమాలకు పాల్పడుతూ వారి చర్యలకు సహకరించకలేదని స్థానిక ఎమ్మెల్యే రవీంద్రకుమార్‌కు ఎస్ఐపై ఫిర్యాదు చేశారని అన్నారు., అందరూ కలిసి కక్ష సాధింపుగా చింతపల్లి ఎస్ఐ రమేష్‌ను ధళిత సిఐ అయినందున బదిలీ చేశారని అన్నారు. రాజకీయాలకు అతీతంగా రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వర్తించిన ఎస్ఐని బదిలీ చేయడం పార్టీ ఆగడాలకు నిదర్శనమన్నారు. వెంటనే తిరిగి చింతపల్లి పోలీస్ స్టేషన్‌కు ఎస్ఐ రమేష్‌ను బదిలీ చేయాలని,అదేవిదంగా రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ప్రజా ప్రతినిధులపై చర్యలు తీసుకోవాలిన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన సైన్యం రాష్ట్ర కార్యదర్శి వారాల ఆంజనేయులు , బాస్కర్, చిరంజీవి, వెంకటేష్, తదితర ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## పై కప్పును సరిచేసి విద్యార్ధులను కాపాడండి

*గరిడేపల్లి మార్చి 11 ప్రభాతవార్త*



విదా ్యర్ధులకు ప్రమాదం అని తెలిసినా పట్టించుకునేవారు కరువయ్యారు. మరీ విచత్రమేమిటంటే గ్రామ సచివాలయం, అంగన్‌వాడీ పాఠశాల, ప్రాథమిక పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రజాప్రతినిధులతో పాటు గ్రామ కార్యదర్శితో, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్ ఇంతమంది అధికారులు ఉండికూడా పట్టించుకునేవారుకరువయ్యారు. సూర్యపేట జిల్లా గరిడేపల్లి మండలం రాయినిగూడెం గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్ధుల అవసరం నిమిత ్తం డీఈ శ్రీనివాసులు ఒక గది నిర్మాణం చేసి ఇచ్చారు. కర్రల సపోర్ట్‌తో సిమెంట్ రేకుల గదిని నిర్మించారు. అందులో రేకులకు సపోర్ట్‌గా ఉన్న కర్ర విరిగి ఆ సిమెంట్ రేకులు పడిపోయే ప్రమాదంపొంచి ఉంది. దీనిని సరిచేయాల్సింది పోయి పడిపోకుండా ఒక నిలువు కర్ర అడ్డుగా పెట్టారు. అదికూడా విద్యార్ధులు ఆడుకుంటూ చెయ్యితో టచ్ చేస్తే పడిపోయే విధంగానే ఉంది. ప్రమాదం జరగకముందే పసికట్టి సరి చేయాల్సిన బాధ్యతను విస్మరించారు. ఇది విద్యార్ధులకు ప్రమాదం సరి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ భూములు ఆక్రమిస్తున్న వారిపై చర్య తీసుకోవాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 11 ప్రభాతవార్త*



పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలోని సర్వేనెం.186లో ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు ఆక్రమించుకొని ప్లాట్లుగా చేసి విక్రయిస్తున్నారని తక్షణమే అధికారులు స్పందించి వారిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్లు కోతి సంపత్‌రెడ్డి, జక్కుల వీరయ్యలు అన్నారు. శనివారం ప్రభుత్వ భూమిని ప్లాట్లుగా చేసి అము ్మతున్న స్థలాన్ని వారు పరిశీలించి మాట్లాడుతూ మున్సిపాల్టీపరిధిలో ఉన్న ప్రభుత్వ భూములు కబ్జాకు గురవుతున్నాయని సంబంధిత రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అధికారులు ఆక్రమణదారులతో కుమ ్మక్కై రిజిస్ట్రేషన్లు చేస్తున్నారని ఆరోపించారు.తక్షణమే లే అవుట్ స్థలాలను, ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఆ క్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్రంలో బిఆర్ఎస్ నాయకుల వికృత చేష్టలు

*చింతపల్లి ,మార్చి11,ప్రభాతవార్త:*



తెలంగాణలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు లిక్కర్ స్కాంలో అవినీతి ఆరోపరణలు ఎదుర్కొంటూ, అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ బండి సంజయ్ మీద ఆరోపణలు చేయడం, దిష్టిబొమ్మదగ్ధం చేయడం సరికాదని చింతపల్లి బిజెపి మండల అధ్యక్షుడు శివర్ల రమేష్ అన్నారు. ఈ రోజు మహిళలను కించపరిచేలా ప్రవర్తించేది టిఆర్ఎస్ నాయకులేనని, గతంలో రాష్ట్ర గవర్నర్‌ను సైతం టిఆర్ఎస్ నేతలు అవమానపరచడం తెలంగాణ ప్రజలు చూశారన్నారు.తెలంగాణలో ప్రజలను మభ్యపెట్టేలా ధర్నాలు, బిజెపి దిష్టిబొమ్మ దహనం చేయడం సిగ్గుచేటన్నారు.ఇది బిఆర్ఎస్ నాయకుల వికృత చేష్ట అన్ని అన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులకు వసతులు కల్పించాలి

**......ఎస్ఎఫ్ఐ**

*దేవరకొండ,మార్చి11, ప్రభాతవార్త:*




ఇంటర్మీడియట్ పరీక్షల్లో విద్యార్థులకు వసతులు కల్పించాలని,ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంటేష్ డిమాండ్ చేశారు.స్థానికంగా ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇంటర్ విద్యార్థులకు ఈ నెల 15ను నుండి జరుగనున్న వార్షిక పరీక్షలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని , ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలన్నారు. హాల్‌టికెట్‌ల పేరుతో విద్యార్థులను ప్రైవేట్ విద్యాసంస్థలు వేదిస్తున్నప్పటికి విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్టు వ్యవహరిస్తున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బూషరాజు రాము, అనిల్ , రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ వ్యాఖ్యలపై బిఆర్ఎస్ తీవ్ర నిరసన

*యాదగిరిగుట్ట / రాజాపేట ప్రభాతవార్త:*



బిజెపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ మహిళలను అగౌరవపరుస్తూ వ్యాఖ్యలు చేశారని ఆగ్రహిస్తూ శనివారం యాదగిరిగుట్ట, రాజాపేట మండల కేంద్రాలలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తీవ్రంగా నిరసన వ్యక్తం చేశారు. బండి సంజయ్ దిష్టిబొమ్మను చెప్పులతో కొడుతూ నినాదాలు చేశారు. అనంతరం దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ప్రదర్శనగా వెళ్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. రాజాపేటలో మండల పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు, పెద్దలు, మాజీ ప్రతినిధులు, యువకులు, మహిళలు, కార్యకర్తలు, పార్టీ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## యాదాద్రిలో శ్రీ స్వామివారి జన్మనక్షత్రం స్వాతి వేడుకలు

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి జన్మనక్షత్రం స్వాతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం శతఘటభిషేకం నిర్వ హించారు. పాతగుట్టలో ఆలయ అధికారి గజ్వేల్ రమేష్‌బాబు ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరగగా ప్రధానాలయంలో ఈవో గీత, చైర్మన్ నరసింహ మూర్తిల ఆధ్వర్యంలో జరిగాయి. ప్రధాన అర్చకులు నల్లని తీగలు లక్ష్మీనం సింహచార్యులు, కాందూరి వెంకటాచార్యులు, ఇతర అర్చకులు పాల్గొన్నారు. భక్తులు గిరిప్రదక్షిణ చేశారు.

## బాలుర గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

*దేవరకొండ,మార్చి11, ప్రభాతవార్త:*




మండలంలోని కొండ భీమనపల్లి గ్రామపంచాయితీ పరధిలోని మహాత్మా జ్యోతిబా పూలే బిసి గురుకుల బాలుర పాఠశాల కోల్‌ముంతల్ పహాడ్‌లో శనివారం ఘనంగా వార్షికోత్సవ వేడుకులు నిర్వహించారు.విద్యార్థులు ఉన్నతస్థాయి చేరాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఈ సందర్భంగా అన్నారు.ఈ వేడుకలలో ఏఎన్ఓ ఎల్‌టి గోపాలకృష్ణ , వార్డెన్ గణేష్,సోమాన్జీర్ ,ఉపా ద్యాయులు , సిబ్బంది , పాల్గొన్నారు.

## ఇంటింటికి తెలుగుదేశంకు అనూహ్య స్పందన : టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐలయ్య

*సంస్థాన్‌నారాయణపురం, మార్చి 11 ప్రభాతవార్త*



రాష్ట్రంలో టిడిపి నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం కార ్యక్రమానికి మంచి స్పందన ఉందని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి అయిలయ్య యాదవ్ అన్నారు. నారాయణపురంలోని టిడిపి కార్యాలయంలో ఆయన శనివారం విలేకర్లతో మాట్లాడుతూ టిడిపి హాయాంలో ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తామన్నారు. బిసిలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిన విషయాన్ని ప్రజలు మర్చిపోలేదన్నారు. ఇంటింటికి టిడిపిని ప్రతిష్టాత్మకంగా తీసుకుని ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేస్తూ టిడిపిని తెలంగాణలో ప్రజలు కోరుకునే విధంగా ముందుకు సాగాలన్నారు. మంగళవారం నుంచి నారాయణపురం మండలంలో ఇంటింటి టిడిపి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో టిడిపి మండల పార్టీ కన్వీనర్ ఏర్పుల సుదర్శన్, నాయకులు కొనుల వేణుగోపాల్‌రెడ్డి, నెట్టు శ్రీకాంత్, ముత్యాల విజయ్‌కుమార్, మేకల వెంటకయ్య, గోపరాజు భిక్షం, వలిగొండ మాధవ్, వావిళ్ల సత్తయ్య, తండ వెంకన్న, రాము తదితరులున్నారు.

# బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన లక్ష్మీనారాయణ స్వామి ఆలయం

## నేటి నుంచి ఉత్సవాలు ప్రారంభం





బీబీనగర్, మార్చి 11 ప్రభాతవార్త

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ రాచమల్ల లక్ష్మీ పద్మావతి శ్రీనివాస్ తెలిపారు. ప్రతి ఏటా జరిగే ఉత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం నుంచి ఉత్సవాలు ప్రారంభమై ఈ నెల 18వ తేదీ వరకు కొనసాగుతున్నాయన్నారు. ఆదివారం ఉదయం జరిగే స్వస్తివాచనంతో ఉత్సవాల ప్రారంభం కానున్నాయి. ఉత్సవాలను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. పుట్ట బంగారం, అంకురార్పణం, అగ్ని ప్రతిష్ట కార్యక్రమంలో నిర్వహించనున్నారు. 13న సోమవారం ఎదుర్కోళ్లు నిర్వమించనున్నారు. 14న స్వామి వారి తిరు కల్యాణం అంగరంగ వైబవంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. 15న స్వామి వారి గరుడ సేవలు నిర్వహించనున్నారు. 16న విమాన రథోత్సవం పెద్ద ఎత్తున నిర్వహించనున్నారు. 17న చక్రవరి కార్యక్రమాలు, 18న డోలోత్సవం పవళింపు సేవలు నిర్వహించనున్నారు. ఉత్సవాల సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర వ్రహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తెలిపారు. ప్రజలకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# కవితను విమర్శించే స్థాయి బండి సంజయ్‌కి లేదు

చౌటుప్పల్, మార్చి 11 ప్రభాతవార్త

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం జాతీయ రహదారిపై బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తూ బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు మాట్లాడుతూ బిజెపి చిల్లర రాజకీయాలకు చిల్లర చేష్టలకు బయపడే వారు ఇక్కడ లేరన్నారు. ఎమ్మెల్సీ కవిత గురించి మాట్లాడేటప్పుడు బిజెపి నాయకులు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. కవితను విమర్శించే స్థాయి సంజయ్‌కు లేదన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపిని తగిన గుణపాఠం చెబుతారన్నారు. జాతీయ రాజకీయాల్లోకి వచ్చిన కేసిఆర్‌ను రాజకీయంగా ఎదుర్కోలేకనే ఇడి, ఐటి దాడులు చేస్తూ మానసికంగా దెబ్బతీయాలని చూస్తున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో బిజెపికి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల, పట్టణ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్, ముత్యాల



ప్రభాకర్‌రెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, చిన్నం బాలరాజు, ఢిల్లీ మాదవరెడ్డి, గుండెబోయిన వెంకటేశం, ఆలె నాగరాజు, బొడిగె బాలక్రిష్ణ, తాడూరి పరమేష్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, పస్తం గంగారాములు, కానుగు శేఖర్, ఊడుగు రమేష్, పాశం సంజయ్‌బాబు, కానుగు బాలరాజు, నారగోని శంకర్, పస్తం శంకర్, కటా ౖరి కిరణ్, శేఖర్ తదితరులున్నారు.

## ఘనంగా విక్రమ్ 30వ వర్ధంతి వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 11 ప్రభాతవార్త

విప్లవానికి జీవితాన్ని అంకితం చేసిన మందడి సత్తిరెడ్డి అలియాస్ విక్రమన్న ఆశయ సాధన కోసం పాటుపడాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్ అన్నారు. మండలంలోని లచ్చమ్మగూడెంలో మందడి సత్తిరెడ్డి అలియాస్ విక్రమ్ 30వ వర్ధంతి సందర్భంగా ఆయన స్థూపానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా గుదె లచ్చయ్య జెండాను ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సమావేశంలో జనార్ధన్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కార్పోరేట్ శక్తులకు పెద్దపీట వేస్తున్న ప్రభుత్వాలపై ప్రజలు ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా బిజెపి, బిఆర్ఎస్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను



ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు బొంగరాల నర్సింహా, కొర్ర మంగ్ల, దోటి భిక్షం, గుదె రవి, సత్తమ్మ, దాసరి పెద్దులు, కొసనం ప్రవీణ్‌రెడ్డి, పగుళ్ల నర్సింహా, పాలకూరి వెంకటేశం, వెలుగు చంద్రయ్య, కొర్ర దశరథ, లచ్చు తదితరులున్నారు.

## కొనసాగుతున్న దివీస్ ఉచిత వైద్య శిబిరాలు

చౌటుప్పల్, మార్చి 11 ప్రభాతవార్త



చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెం, పెద్దకొండూరు, తూర్పుగూడెం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు దివీస్ యాజమాన్యం సౌజన్యంతో శనివారం ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దకొండూరు గ్రామంలో సర్పంచులు కాయితి రమేష్‌గౌడ్ ప్రారంభించగా వైద్యాధికారి జయంత్‌కుమార్ ఆద్వ ర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు. మందోళ్ల గూడెంలో నిర్వహించిన వైద్య శిబిరాన్ని ప్రధానోపాధ్యాయులు ప్రారం బించారు. కార్యక్రమాల్లో దివీస్ సిఎస్ఆర్ ఇంచార్జీ వల్లూరి వెంకటరాజు, ఎస్.సాయికృష్ణ, జి.వెంకటేశ్వర్లు, వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులున్నారు.

## గుజ్జలో ఘనంగా స్వపరిపాలన వేడుకలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 11 ప్రభాతవార్త

సంస్థాన్‌నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత ్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే రాజకీయ నాయకులుగా, ప్రజా ప్రతినిధులుగా, అధికారులుగా సమర్ధవంతంగా విధులు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పబ్బు దేవేందర్, శివరంజిని, సిఆర్‌పి లింగస్వామి, అంగన్‌వాడి టీచర్ మాధవి తదితరులున్నారు. అదే విధంగా హరిజన వాడలోని ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన స్వపరిపాలన వేడుకల్లో సర్పంచు మైలా యాదవరెడ్డి, ప్రధానోపాధ్యాయులు చొల్లేటి శ్రావణ్‌కుమార్, ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి తదిరతులు పాల్గొన్నారు.



# అభివృద్ధికి ప్రభుత్వం అగ్రతాంబూలం

**-- మానకొండూరు ఎమ్మెల్యే రసమయి**

**-- నియోజకవర్గానికి రూ. 200 కోట్లు మంజూరు తచేసినట్లు ప్రకటన**

**-- కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం**

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



మానకొండూరు నియోజకవర్గం అభివృద్ధికి ప్రభుత్వం రూ. 200 కోట్లు విడుదల చేసిందని రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం అభివృద్ధికి అగ్రతాంబూలం వేస్తుందనడానికి ఇదే నిదర్శమని పేర్కొన్నారు. నియోజకవర్గానికి భారీగా నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి చిత్రపటాలకు శనివారం క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ..... నియోజకవర్గానికి 3వేల డబుల్ బెడ్రూం ఇళ్ళకు రూ. 90 కోట్లు దళిత బంధు యూనిట్‌కు రూ. 110 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. ఈ మేరకు నియోజకవర్గంలోని ఎంపిపిలు, జడ్‌పిటిసిలు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి భారీగా తరలివచ్చారు. సిఎం కేసీఆర్, ఎమ్మెల్యే రసమయి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రావుల రమేష్, మన్నెంపల్లి ఉప సర్పంచ్ పొన్నం అనిల్ గౌడ్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, పారునంది జలపతి, నాయకులు మాతంగి లక్ష్మణ్, పెట్టెం రమేష్, బాలస్వామి, ఎంపిటిసి కనకం కనకయ్య, జక్కని రవీందర్, ఎలుక ఆంజనేయులు తదితరులు పాల్గన్నారు.

# బండిపై బగ్గుమన్న బిఆర్ఎస్ శ్రేణులు

**-- ఎమ్మెల్సీ కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ దిష్టిబొమ్మలు దగ్ధం**



తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కరీంనగర్ ఎంపి బండి సంజయ్ పై మానకొండూరు నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బగ్గుమన్నారు. ఒక బాధ్యతల గల ఎంపి హోదాలో ఉండి మహిళ పట్ల కనీస గౌరవం లేకుండా సభ్యసమాజం తలదించుకునే విధంగా అసభ్య పదజాలంతో కవిత ను అవమానించేలా మాట్లాడిన బండి సంజయ్ దిష్టిబొమ్మను శనివారం నియోజకవవర్గంలోని అన్ని మండల కేంద్రాల్లో దగ్ధం చేసి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. నాయకులు, కార్యకర్తలు అల్గునూర్ చౌరస్తా కు తరలివచ్చి బండి సంజయ్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం బండి సంజయ్ ని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తిమ్మాపూర్ మండలం అధ్యక్షులు రావుల రమేష్, రాష్ట్ర నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డిలు ఎల్ఎండీ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

## అనాథ యాచకుడికి సపర్యలు

శాలిగౌరారం, మార్చి 11 ప్రభాతవార్త



ఎక్కడో పుట్టి ఇక్కడికి గాడి తప్పి వచ్చినన ఒక అనాథ వ్యక్తికి శాలిగౌరారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సపర్యలు చేశారు. శాలిగౌరారం మార్కెట్‌లో నెత్తి, గడ్డం, చిరిగిన దుస్తులతో యాచకుడిగా తిరుగుతున్నాడు. ఎక్కడ పడితే అక్కడ తింటూ అనాథగా సంచరిస్తున్నాడు. శాలిగౌరారం లయన్స్ క్లబ్ వారు అతడిని చేరదీసి గుండు చేపించి నూతన వస్త్రాలు ధరింపజేశారు. అనంతరం పండ్లు, స్వీట్లు పెట్టారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బుడిగె శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు బచ్చు ఆంజనేయులు, సభ్యులు చిరబోయిన శ్రీనివాసులు, వడ్డకొండ భిక్షం, స్థానికులు కంది మహేష్, బొల్లికొండ గణేష్, గోదల శేఖర్‌రెడ్డి, మోదాల మల్లేష్, బీసు యాదగిరి, ఆకవరం నవీన్‌కుమార్, పడల వెంకన్న, కంది నరేష్, బొల్లికొండ సందీప్, తాండరీ అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్ కవితకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

నాంపల్లి, మార్చి 11 ప్రభాతవార్త



బిఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాంపల్లి సత్యయ్య డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో జరిగిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ మహిళా ప్రజాప్రతినిధిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అభ్యంతరకరం, అవమానకరమన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్‌విండో డైరెక్టర్ బెల్లి సత్తయ్య, కోశాధికారి గోరీ కిరణ్, అద్దుళ్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## గాజుల సైదమ్మకు రాష్ట్ర ఉత్తమ మహిళా అవార్డు

శాలిగౌరారం, మార్చి 11 ప్రభాతవార్త



నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల పరిధిలోని భైరవునిబండ బాప్టిస్టు చర్చి ఫాస్టర్ గాజుల సైదమ్మ రమేష్‌కు రాష్ట్ర మహిళ ఉత్తమ అవార్డు దక్కింది. మహిళా దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని తెలంగాణ యునైటెడ్ క్రిస్టియన్స్ ఫాస్టర్స్ అసోసియేషన్(ఉమెన్స్ కమిటీ) ఆధ్వర్యంలో మిలీనియం మెథడిస్టు చర్చిలో రాష్ట్ర ఉత్తమ అవార్డు ప్రధానోత్సవంలో భాగంగా సైదమ్మకు ఐపీఎస్ పరిమళ హన్ నూతన్, షేబారిణి సురేష్, సిస్టర్ సీహెచ్. హేమలత చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టీయుసీపీఏ ఫాస్టర్ గోనె సల్మాన్ ఆధ్వర్యంలో అవార్డు సన్మానోత్సవం జరిగింది. ఈ సందర్భంగా గాజుల సైదమ్మ, రమేష్ మాట్లాడుతూ తాను చేసిన సేవలకు అవార్డు దక్కడం ఆనందంగా ఉందన్నారు.

# ఔషధాలపై జీఎస్టీని రద్దు చేయాలి

నల్లగొండ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త

కేంద్రంలోని ప్రధాని మోదీ బడా కార్పోరేట్ శక్తులకు రాయితీలను ఇస్తున్నారే తప్ప మధ్య తరగతి, సామాన్య ప్రజలకు అవసరమైనటువంటి మందులపై అధిక జీఎస్టీ విధించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని, వెంటనే మందులపై విధించిన జీఎస్టీని రద్దు చేయాలని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని మల్లు స్వరాజ్యం నగర్‌లో ఏర్పాటు చేసిన తెలంగాణ మెడికల్ సేల్స్ రిప్రజంటేటివ్స్ యూనియన్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా సంఘ జెండాలను ఆవిష్కరించి అమరవీరుల స్థూపానికి యూనియన్ నాయకులు పూలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా జూలకంటి రంగారెడ్డి మాట్లాడుతూ అదానీ, అంబానీలు దేశ ప్రధాని మోదీకి మంచి మిత్రులన్నారు. అదాని కుంభకోణంపై సమగ్ర విచారణ జరిపి బ్యాంకుల నుండి తీసుకున్న లక్షల కోట్ల రూపాయలు తిరిగి




కట్టించాలని డిమాండ్ చేశారు. దేశంలో మోదీ అధికారంలోకి వచ్చిన తరువాత బడా పెట్టుబడిదారులకు, కార్పోరేట్ సంస్థలకు దాసోహమై దేశ సంపదను దోచి పెడుతున్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ సంస్థలను దేశ సంపదను దాసోహం చేస్తూ కోట్ల సంపదను బిజెపి ప్రభుత్వం అదానీకి దోచిపెడుతున్నారని విమర్శించారు. నిరంతరం దేశ భక్తితో మాట్లాడే మోదీ దేశ ప్రజలపై పెనుభారాలు మోపుతూ దేశ సంపదను కొంత మందికి దోచిపెట్టడం దేశభక్తా అని ప్రశ్నించారు. కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ చట్టానికి, రైతు రంగానికి నిధుల ఊసే లేదన్నారు. పెట్టుబడిదారీ, కార్పోరేటర్లకు లక్షల కోట్లు కేటాయించడం దుర్మార్గమని దుయ్యబట్టారు. సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుమ్మల వీరారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వానికి ఈడీ, సీబీఐలు భజనలు చేస్తున్నాయని విమర్శించారు. దేశ లౌకిక విధానాలకు బిజెపి, ఆర్ఎస్ఎస్ తూట్లు పొడుస్తున్నాయని పేర్కొన్నారు. యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు మాట్లాడుతూ ఔషధాలపై జీరో జీఎస్టీని చేయాలన్నారు. మందుల ధరలను తగ్గించి ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను ప్రభుత్వం నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు భానుకిరణ్, ప్రధాన కార్యదర్శి రాజుభటుల్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రవికుమార్, విద్యాసాగర్, నాగేశ్వరరావు, సునీల్, దేబా శివ్‌రామ్, నిరంజన్, రమేష్, సుధాకర్, స్వామి, సాయిరాం, నరేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

నల్లగొండ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం స్థానిక గడియారం సెంటర్‌లో బిఆర్ఎస్ మహిళా విభాగం ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మహిళా నాయకురాలు మలె శరణ్యారెడ్డి మాట్లాడుతూ హిందు సంస్కృతి గురించి తామే గుత్తేదారులమని చెప్పుకునే బిజెపి అధిష్ఠానం బండి సంజయ్‌ను వెంటనే పార్టీ నుండి డిస్మిస్ చేయాలని, ఎంపి పదవికి రాజీనామా చేయించాలన్నారు. లేని పక్షంలో యావత్ మహిళా లోకం తిరగబడుతుందన్నారు. బిజెపి చేస్తున్న అన్యాయాలను ఎదురిస్తే కేసులు పెడతారా? ఎన్ని కేసులు పెట్టినా ఉద్యమ నేపథ్యం నుండి వచ్చిన తాము భయపడేది లేదని, బిజెపితో ఏదైనా తేల్చుకోవడానికి బిఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. ఈడీ ఏమి చేసేది బిజెపి నేతలకు ముందే ఎలా తెలుస్తుందని, బిజెపి చేతులో దర్యాప్తు సంస్థలన్నీ కీలుబొమ్మలుగా మారాయని, ఉద్యమ చరిత్ర కలిగి సుదీర్ఘ కాలం పాటు అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమ నేత కడుపున పుట్టిన కల్వకుంట్ల కవితపై మరోమారు అవాకులు చవాకులు పేలితే మేము కన్నెర చేస్తే ఆ మంటల్లో మాడి మసి అవడం ఖాయమన్నారు. గర్వంతో మాట్లాడితే కేంద్రంలో బిజెపిని గద్దె దించడం ఖాయమని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. కేంద్రంలో మంత్రులు వేల కోట్ల రూపాయలు కుంభకోణాలు చేస్తూ దేశాన్ని దోచుకుంటున్నారని బిఆర్ఎస్‌ను స్థాపించి జాతీయ స్థాయిలో ఎదుగుతున్న కెసిఆర్ కూతురు కవితపై అక్రమ కేసులు



బనాయించారన్నారు. బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వనపర్తి జ్యోతి, సింగం లక్ష్మి, సంకు ధనలక్ష్మి, మామిడి పద్మ, దుబ్బ రూప, ఆయా మండలాల బిఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాళ్లు, కొప్పు విమలమ్మ, కొండ్ర స్వరూప, మర్రి రేణుక, గాలి రాధిక, జయమ్మ, రుక్మిణి, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

నల్లగొండ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త



విటి కాలనీలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శనివారం నల్లగొండ పట్టణ, మండలం, తిప్పర్తి, మాడుగులపల్లి మండలాలకు చెందిన 117 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల కింద మంజూరైన రూ. 1,17,13,572 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడపిల్ల తల్లిదండ్రులకు భారం కాకూడదనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడపిల్ల పుట్టిన నాటి నుండి పెళ్లి వరకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వారికి మేనమామలాగా అండగా ఉంటున్నాడన్నారు. అదే విధంగా ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు కట్టుకున్న వారికి పట్టణానికి చెందిన 179 మందికి 508 జీవో ప్రకారం, 59 జీవో ప్రకారం ముందుకు వచ్చి డబ్బులు కట్టిన పది మందికి రిజిస్ట్రేషన్ పత్రాలను పట్టా సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శరత్ చంద్రారెడ్డి, రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్, ఆయా మండలాల ఎంపీ పీలు, జడ్పీటీసిలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజా ప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## శ్రీ ఆదిత్య పాఠశాలలో విద్యార్థులే ఉపాధ్యాయులుగా...

నల్లగొండ అర్బన్, మార్చి11, ప్రభాతవార్త:

మిర్యాలగూడ రోడ్ నూతన కలెక్టరేట్ దగ్గర గల శ్రీ ఆదిత్య ఉన్నత పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించిన విధానం చూపరులను ఆకట్టుకుంది. ఉన్నతాధికారులుగా చేసినవారు తరగతులను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల వ్యవహర్త విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు నాయకత్వ లక్షణాలు అల్వర్చుకొని సమాజ శ్రేయస్సుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎంగా రేవంత్, విద్యాశాఖ మంత్రిగా నిహారిక, గవర్నర్‌గా గణసాయి, కలెక్టర్‌గా చంద్రశేఖర్, డిఈఓ జాగృతి, డివై.ఈఓగా రికీసామ్, యంఈఓగా జి.అజయ్, పాఠశాల యాజమాన్యంగా కీర్తన, స్పందన, హాసిని తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజేతలకు జ్ఞాపికలను అందజేశారు.



# సందిగ్ధతకు తెర దించిన కేసిఆర్

## -సంబురాల్లో బిఆర్ఎస్ నేతలు

గుండాల, ప్రభాతవార్త :

సిట్టింగులకే స్థానాలు కేటాయించనున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ కుంట బద్దలు కొట్టినట్లు వెల్లడించడంతో పోటీలో ఉన్న ఆశావాహుల్లో ఆశలు చిగురించాయి. ఆలేరు నియోజక వర్గంలో మరో మారు గొంగిడి సునీతమహేందర్‌రెడ్డికు పోటీ చేసిందుకు లైన్ క్లియర్ అయినట్లు స్పష్టంగా తెలుస్తుంది. గత కొంతకాలంగా ఆలేరునియోజకవర్గంలో ఇతర ప్రాంతాలకు చెందిన వ్యక్తులు పోటీ చేసే ఆలోచన ఉన్నట్లు జరుగుతున్న ప్రచారంపై శుక్రవారం జరిగిన రాష్ట్ర క్యాబినెట్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి తెర దించుతూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నూటికి 90 శాతం సిట్టింగ్ స్థానాలను సిట్టింగ్‌లో కేటాయిస్తున్నట్లు ప్రకటనలు చేయడంతో స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి అభిమానులు, స్థానిక బిఆర్ఎస్ నేతలు సంబురాలు జరుపుకున్నారు. వాస్తవంగా గత కొంతకాలంగా స్థానిక ఎమ్మెల్యే మరోమారు నియోజకవర్గంలో పాగా వేసేందుకు తనకున్న రాజకీయ అనుభవాలను ఉపయోగిస్తూ ప్రత్యర్ధి ఎత్తులను చిత్తుచేస్తూ ప్రజల్లోకి దూసుకు పోయేందుకు తనదైన శైలిలో ముందుకు కదులుతున్నారు. ఇదిలా ఉండగా డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి మరోమారు ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి ఎలా గెలు పొందుతారన్న కోణంపై దృష్టి సారించి తనదైన శైలిలో రాజకీయ అనుభవాన్ని ఉపయోగిస్తూ తనదైన శైలిలీ ప్రత్యర్ధి ఎత్తులను చిత్తు చేస్తూ ఎప్పటికప్పుడు భారీ చేరికలపై దృష్టి సారిస్తున్నారు. నియోజకవర్గంలో అసంతృప్తి వాదనలను దశల వారీగా తగ్గించే ప్రయత్నంలో ఎమ్మెల్యే పూర్తిగా సఫలీకృతమయ్యారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఎమ్మెల్యే సునాయస విజయం సాధించేందుకు ఏ ఒక్క అవకాశాన్ని వదులుకోకుండా సామాజిక వర్గాల వార్గీగా ఆయా గ్రామాలలో పట్టున్న నేతలను తమ వైపు తిప్పుకునేందుకు గత నెల రోజులుగా దృష్టి సారించారు. ఇందులో భాగంగా తమపై పోటీ చేసే ప్రత్యర్ధులకు అనుకూలంగా ఉండి ప్రజల్లో గట్టి పట్టున్న నాయకులను, కార్యకర్తలను ఎలా తమ వైపు తిప్పుకోవడానికి ప్రత్యేక ప్రణాళిక రూపొందించి తన గెలుపు కోరే వ్యక్తులు ఒక అడుగు వెనక్కి తగ్గి వారిని కలుపుకుపోవాలని సూచిస్తున్న ఫలితాలు ఆశ జనకంగా ఉండడంతో బిఆర్ఎస్ నేతల్లో కొండంత మనోధైర్యం కలిగినట్లు అవుతుంది.

# మహిళ మెడలో పుస్తెల తాడు అపహరణ

వలిగొండ, ప్రభాతవార్త :




మండలంలోని వేములకొండ గ్రామంలో వ్యవసాయ బావి వద్ద పొలంలో పనిచేస్తున్న సాగంటి మంగమ్మ వద్దకు ఓ గుర్తుతెలియని వ్యక్తి వచ్చి పశువులకు గడ్డి కావాలని దొరుకుతుందా అని అడిగి వెనుక నుండి వచ్చి మెడలో ఉన్న 4 తులాల పుస్తెల తాడును లాక్కొని అక్కడి నుండి పరుగుతీసి రోడెక్కి బైక్‌పై వేములకొండ -లక్ష్మీపురం వైపు వెళ్ళాడని ఇరుగు, పొరుగు వారికి తెలుపగా వారు వలిగొండ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఎస్సై పెండ్యాల ప్రభాకర్ తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకుని దర్యాప్తు చేపట్టి గాలింపు చర్యలు ప్రారంభించారు. పరిసర ప్రాంతాలలోని సీసీ కెమెరాలను చెక్ చేయడం ప్రారంభించారు. బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఘనంగా చెన్నకేశవ స్వామి రథోత్సవం

## -రథోత్సవంలో పాల్గొన్న ధర్మకర్తల మండలి

భూదాన్ పోచంపల్లి ప్రభాతవార్త:



భూదాన్ పోచంపల్లి పురపాలక పరిధిలోని ముక్తాపూర్ గ్రామంలో శనివారం చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రథాన్ని పూలతో అలంకరించి, ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలను ధరింపజేసి గ్రామ పురవీధుల గుండా మేలతాళాల మృధగంధ్యాలు, కోలాటాల నృత్యాతో అంగరంగ వైభవంగా రథోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు స్వామివారికి మంగళ నీరాజనులతో స్వాగతం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దారెడ్డి మంజుల వేణుగోపాల్‌రెడ్డి, కొంగరి కృష్ణ, రైతు సమన్వయ సమితి డైరెక్టర్ మల్లారెడ్డి, ఆలయ చైర్మన్ బండారు బుచ్చిరెడ్డి, మాజీ సర్పంచ్ మునుకుంట్ల బాలచంద్ర, మాజీ చైర్మన్ నక్కల రాజు రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ సిద్ధగోని రాజ మల్లేష్, గంటిల మల్లయ్య, కొండమడుగు రోషన్, ధర్మకర్తలు బాలయ్య, శ్రీశైలం భగవాన్, ధనంజయ, పాండు లింగస్వామి, మల్లేష్, కుమార్ సంధ్యా రవి, ఆలయ అర్చకులు నరిసింహమూర్తి, నాయకులు జక్కిల ఐలయ్య, అశోక్, చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసిఆర్, ఎమ్మెల్యే పైళ్ళ చిత్రపటాలకు పాలాభిషేకం

వలిగొండ, ప్రభాతవార్త :



మహిళా సంఘాలకు 2019 నుండి 2021 వరకు పొదుపు సంఘాలకు వడ్డీ ఋణమాఫీ చేసిన సందర్భంగా శనివారం బిఆర్ఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో భువనగిరి - చిట్యాల ప్రధాన రహదారిపై స్థానిక ప్రధాన కూడలిలో ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు, స్థానిక శాసనసభ్యులు పైళ్ళ శేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం అధ్యక్షురాలు యాదయ్య, మహిళా సంఘాల నాయకురాల్లు, మహిళలు, పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి, ఈ.నిర్సంహా, శాంతికుమార్, పొలెపాక సత్యనారాయణ, సామనబోయిన సత్తీష్, రమేష్, పల్లెర్ల రాంచందర్, యార శ్రీశైలం, భిక్షపతి, ఎం.డీ.సలీం, బొడిగి పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మగుడిలో దొంగతనం చేసిన ముగ్గురు దొంగలు అరెస్టు

వలిగొండ, ప్రభాతవార్త :



గత ఫిబ్రవరి 12న అర్ధరాత్రి అనంతరం గ్రామ సమీపంలోని గల శ్రీరేణుకా ఎల్లమ్మ గుడిలోకి ప్రవేశించి గుండీ తాళం పగలగొట్టి అందులో ఉన్న డబ్బులు, నగలు దొంగతనం కొందరు దొంగలు దొంగతనం చేసిన విషయం విధితమే. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన భువనగిరి రూరల్ పోలీసులు భువనగిరి సీసీఎస్ వారి సహకారంతో దొంగలు హైద్రాబాద్‌కు చెందిన దుర్గాప్రసాద్, షేక్ ఆరిఫ్, పల్లపు కళ్యాణ్‌గా గుర్తించి అదుపులోకి తీసుకుని శనివారం రిమాండ్‌కు తరలించారు. ఇట్టి కేసులో చేధనలో కృషి చేసిన సీసీఎస్ భువనగిరి సిబ్బందిని, భువనగిరి రూరల్ కానిస్టేబుల్ నరేందర్, చెన్నకేశవులు, రాజేష్, పోలీసు సిబ్బందిని భువనగిరి డీసీపీ రాజేష్‌ఛంద్ర, ఏసీసీ, రూరల్ సీఐలు అభినందించారు.

# నిరుపేదలకు కంటి వెలుగు ఓ వరం

మోత్కూరు, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్రంలో ప్రతి పల్లెకు కంటి వెలుగును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని పొడిచేడు గ్రామ సర్పంచ్ పేలపూడి మధు అన్నారు. శనివారం మండలంలోని పొడిచేడు గ్రామంలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని సర్పంచ్ పేలపూడి మధు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మధు మాట్లాడుతూ .. సర్వేంద్రియానం నయనం ప్రధానమని, పల్లెల్లోని నిరుపేద ప్రజలకు కంటి వెలుగు కార్యక్రమం ఒక వరమని, గ్రామప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజాప్రతినిధులు, వైద్యసిబ్బంది, ఏఎన్ఎం, ఆశావర్కర్లు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన బిఆర్ఎస్ నాయకులు

తుర్కపల్లి ప్రభాతవార్త:



ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పిన్నపురెడ్డి నరేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్‌నాయక్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, సర్పంచులు పోగుల ఆంజనేయులు, వెన్నుకుచ్చి రామ్మోహన్ శర్మ, నాగారం మహేందర్, సురేష్, మండల అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, కో ఆప్షన్ రహమత్, నాయకులు చాడ కర్ణాకర్ రెడ్డి, భాస్కర్ నాయక్, ఎండి.యాకూబ్, గజం ఉప్పలయ్య, బోయిని సత్తయ్య, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌పై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు

తుర్కపల్లి ప్రభాతవార్త:

కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పై శనివారం తుర్కపల్లి పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ రాఘవేందర్ గౌడ్‌కు బిఆర్ఎస్ మండల నాయకులు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ నల్ల శ్రీకాంత్, పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహరెడ్డి, పార్టీ అధికార ప్రతినిధి తలారి శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కొంద్ర ముత్యాలు, నాయకులు భూక్య నరసింహులు, జెల్లా వెంకటేష్, జిన్న మురళి, స్వామి తదితరులు పాల్గొన్నారు.



# సర్పంచ్‌లకు బడ్జెట్ కేటాయించని బీఆర్ఎస్ పార్టీః బీఎస్పీ

హాలియా, ప్రభాతవార్త. మార్చి 11:
బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్‌లకు బడ్జెట్‌ను కేటాయించడంలో తీవ్ర జాప్యం చేస్తుందని బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ అదిమళ్ల వెంకటేశ్ అన్నారు. శనివారం హాలియాలో బీఎస్పీ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ గ్రామ సర్పంచ్‌లు నిధులు లేక అత్మహత్యలు చేసుకుంటున్నారని అవేదన వ్యక్తం చేశారు. గ్రామాభివృద్ధికి వారు అప్పులు చేసి వడ్డీలు కట్టలేక దిక్కుతోచని పరిస్థితుల్లో ఉన్నారన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సర్పంచ్‌లను వేధింపులకు గురి చేస్తున్నారని అరోపించారు. ఇప్పటికైనా సర్పంచ్‌లకు నిధులను మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో నియోజకవర్గ వైస్ ప్రెసిడెంట్ బత్తుల ప్రసాద్ నట్రెజరరీ


రేపాక నర్సింహా, పెద్దవూర, తిరుమలగిరి మండలాల అధ్యక్షులు కుక్కమూడి ముత్యాలు, అంగోతు శివనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే రవీంద్రకుమార్**

**.నియోజకవర్గంలో జోరుగా వలసలు**

**.బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరిన యువకులు,మహిళలు**

దేవరకొండ,మార్చి11,ప్రభాతవార్త:
బిఆర్ఎస్ చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు,రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై ఇతర పార్టీలకు చెందిన నేతలు, కార్యకర్తలు గులాబీ తీర్థం పుచ్చుకుంటున్నారని దేవరకొండ శాసన సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే కానయంపు కార్యాలయంలో దేవరకొండ మండలం తాటికోల్ గ్రామానికి చెందిన 100మంది ఎమ్మెల్యే రవీంద్రకుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.పార్టీలో చేరినవారికి ఆయన గులాబికండువాలు కప్పి తమ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రవీంద్రకుమార్ మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రజా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్


పార్టీలో చేరుతున్నారని,పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి కార్యకర్త క్రమశిక్షణ నిబద్ధతో పనిచేసి దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి మారుపాకుల అరుణ సురేష్ గౌడ్ , వైస్ ఎంపిపి చింతపల్లి సుభాష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి ,ఎంపిటిసి జూలూరి ఉత్తరమ్మ, ఉప సర్పంచ్ సామల రవి, పల్లకటం గౌడ్, బొడ్డుపల్లి కృష్ణ, గౌని సత్యనారాయణ, జూలూరి రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల అభివృద్ధికి కృషి చేసిన తెలుగుదేశంను ఆశీర్వదించాలి

**టిడిపి నేత ఐలయ్య యాదవ్**

చండూరు,మార్చి11,ప్రభాతవార్త:
మునుగోడుతోపాటు ఉమ్మడి నల్లగొండ జిల్లాకు కృష్ణా జలాలను తాగునీరుగా ఇచ్చిన ఘనత టిడిపిదేనని,తెలుగుదేశం హయాంలోనే తెలంగాణ ప్రాంతం అభివృద్ధికి నోచుకుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. చండూరు మండల కేంద్రంలో ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చండూరు పట్టణంలో పార్టీ జెండా ఎగురవేసి ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి ప్రధాన కూడళ్లలో ర్యాలి నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మహిళలు బొట్టుపెట్టి , నాయకులు తెలుగుదేశం పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఐలయ్య యాదవ్ మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం తరువాతనే అన్నివర్గాల పేద ప్రజలకు న్యాయం జరిగిందని, పెన్షన్లు, పక్కా గృహాలు, ఉచిత విద్యుత్, 2రూపాయలకు కిలో బియ్యం తదితర పథకాలను వివరించారు.బిసిలకు ,మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, రాజ్యాధికారంలో భాగస్వామ్యం , మునుగోడు నియోజకవర్గానికి తాగునీరు అందించారని తెలిపారు. రాష్ట్రంలో పేదలవర్గాలకు వేదికైన టిడిపిని బలహీన పరిచి, బిసిలను అణచివేసేందుకు కెసిఆర్ కుట్ర చేశారని ఆరోపించారు.పేదలకోసం పెట్టిన , చంద్రబాబునాయుడు రూపుదిద్దిన తెలంగాణలో బిసిలకు అంకితం చేసిన తెలుగుదేశం పార్టీని రాబోయే ఎన్నికలలో ఆశీర్వదించాలని కోరారు.


ఇంటింటా తెలుగుదేవం పార్టీ పూర్వ వైభవంతోపాటు, ప్రజల సమస్యలు గుర్తించి ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు పార్టీ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, చండూరు మండల పార్టీ కన్వీనర్ ఎర్రజెల్ల లింగయ్య, నాయకులు ఎండి షరీఫ్, మొగుదాల పార్వతమ్మ, దోమల వెంకటయ్య, నెట్టు శ్రీకాంత్, గోసుకొండ వెంకటేష్, అవ్వరి సుబ్బారావు, గంట అంజయ్య, తోకల యాదయ్య, పగడాల లింగయ్య, గంట సాయి, కావలి భిక్షం, పాషా, పుప్పాల యాదయ్య, సుంకరి ముత్తయ్య, జక్కలి రమేష్, సపిడి నరసింహా, మంగి మహేష్, జేమ్స్.బొడ్డు భిక్షం, కుంట్ల అంజయ్య, చెన్నగోని లింగయ్య,రాములు, ,చింతకాయల రాజు, రుద్రప్ప,భీమయ్య, ధనరాజ్, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని వీడాలి

కోదాడ రూరల్, మార్చి 11 (ప్రభాతవార్త
విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని ఎంఈవో సలీం షరీఫ్, వ్యక్తిత్వ వికాస నిపుణులు వారుగండ్ల రాజశేఖర్‌లు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల పట్ల ఏర్పాటు చేసిన అవగాహన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. పదవ తరగతి పరీక్షల్లో 11 పేపర్లకు బదులుగా ఆరు పేపర్లతోనే పరీక్ష నిర్వహిస్తున్నందున పరీక్ష విధానంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎంచుకున్న లక్ష్యం కోసం అలుపెరుగకుండా శ్రమిస్తే విజయం మీ స్వంతమవుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు ప్రభుత్వం అనేక వసతులు కల్పిస్తుందని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని


జరగనున్న పదవ తరగతి ఫలితాల్లో మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. అనంతరం పాఠశాలలో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు రాజారావు, రామకృష్ణ, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌పై ఎస్.ఐ.కి ఫిర్యాదు

హాలియా, ప్రభాతవార్త. మార్చి 11:



కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు సైదాచారి అధ్వర్యంలో హాలియా ఎస్.ఐ. క్రాంతికుమార్‌ఖు శనివారం ఫిర్యాదు చేశారు. తెలంగాణ అడపడుచు, ఎమ్మెల్సీ పదవిలో ఉన్న మహిళ మీద ఇలాంటి అరోపణలు చేయడం సరికాదన్నారు. బండి సంజయ్‌పై చట్టరిత్య చర్యలు తీసూకవాలని ఫిర్యాదులో కోరారు. యూత్ నాయకులు కొండేటి అశోక్, వూర అచల్, గార్లపాటి నరేస్, రెవిల్లి శివ, కనకరాజు నాగరాజు పాల్గొన్నారు.

# మార్కెట్ డైరెక్టర్ మస్తాన్‌కు ఘనసన్మానం



హాలియా, ప్రభాతవార్త. మార్చి 11:
హాలియా మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన సయ్యద్ మస్తాన్‌ను నాగార్జునసాగర్ నియోజవర్గ మైనార్టీ ముఖ్య నాయకులు శనివారం హాలియా అతిధి గృహంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా మస్తాన్‌ను శాలువాలతో సన్మానించి అభినందనలు తెలియజేసి అదే విధంగా ఎమ్మెల్యే భగత్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నియోజవర్గ మైనార్టీ నాయకులు బషీర్, అన్వరుద్దీన్, షేక్ అర్షద్, అలీ, సలీం, రహీం, గౌస్, ఇబ్రహీం, హుస్సేన్ పాల్గొన్నారు.

# ఆహారపు అలవాట్లపై అవగాహన సదస్సు



కోదాడ రూరల్, మార్చి 11 (ప్రభాతవార్త
అన్ని రకాల పోషక విలువలు గల ఆహార పదార్థాలను తినడం వలనే పిల్లల్లో మానసిక, శారీరక ఎదుగుదల సాధ్యమని మాస్టర్ మైండ్స్ స్కూల్ ప్రిన్సిపాల్ పొట్ట కిరణ్‌కుమార్ విద్యార్థులకు సూచించారు. ఆహార పదార్థాలపై అవగాహన కల్పిస్తూ శనివారం స్థానిక మాస్టర్ మైండ్స్ స్కూల్‌లో శనివారం ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుతున్న జీవన విధానంలో ఫాస్ట్, జంక్, కల్తీ ఆహార పదార్థాలను విరివిగా వినియోగించడం వలన మనిషి ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. ప్రాథమిక దశలో పిల్లల ఆహారపు అలవాట్లపై తగిన శ్రద్ధ తీసుకోవాలని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాల ఆహార పదార్థాలను ప్రదర్శించారు. వాటిలో ఉండే పోషక విలువల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాలనీవాసులు పాల్గొని వంటకాలను తిలకించారు.

# హాల్ టికెట్స్ ఇవ్వని కళాశాలలపై చర్యలు తీసుకోవాలి

మునగాల, మార్చి 11 (ప్రభాతవార్త
పరీక్షల సమయంలో విద్యార్థులకు హాల్‌టికెట్‌లు ఇవ్వని కళాశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పిడిఎస్‌యు రాష్ట్ర నాయకులు పుల్లూరి సింహాద్రి శనివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. విద్యార్థులకు వార్షిక పరీక్షలు ప్రారంభమవుతున్న నేపథ్యంలో కార్పొరేట్ కళాశాలల యాజమాన్యాలు ఫీజులు చెల్లించలేదని హాల్ టికెట్లు ఇవ్వ ్వడం లేదని దీని కారణంగా అనేక మంది విద్యార్థులు మానసిక ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఇలాంటి కళాశాలలపై ప్రభుత్వం చర్యలు తీసుకోని కాలేజీతో సంబంధం లేకుండా విద్యార్థులందరికీ హాల్‌టికెట్లు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# మహిళా శక్తితో పెట్టుకుంటే బిజెపికి పుట్టగతులుండవు

*కోదాడ రూరల్, మార్చి 11 ప్రభాతవార్త*

స్థానిక ఖమ్మం క్రాస్‌రోడ్డులో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ఎంపిపి చింతా కవితారెడ్డి ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేసి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కవితారెడ్డి మాట్లాడుతూ బిజెపి చేస్తున్న అన్యాయాలను ఎదురిస్తే కేసులు పెడతారా? ఎన్ని కేసులు పెట్టినా ఉద్యమ నేపథ్యం నుండి వచ్చిన తాము భయపడేది లేదని, బిజెపితో ఏదైనా తేల్చుకోవడానికి బిఆర్ఎస్ సిద్ధంగా ఉందన్నారు. ఈడీ ఏమి చేసేది బిజెపి నేతలకు ముందే ఎలా తెలుస్తుందని, బిజెపి చేతులో దర్యాప్తు సంస్థలన్నీ కీలుబొమ్మలుగా మారాయని, ఉద్యమ చరిత్ర కలిగి సుదీర్ఘ కాలం పాటు అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమ నేత కడుపున పుట్టిన కల్వకుంట్ల కవితపై మరోమారు అవాకులు చవాకులు పేలితే మేము కన్నెర్ర చేస్తే ఆ మంటల్లో మాడి మసి అవడం ఖాయమన్నారు. గర్వంతో మాట్లాడితే కేంద్రంలో బిజెపిని గద్దె దించడం ఖాయమని, ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలన్నారు. కేంద్రంలో మంత్రులు వేల కోట్ల రూపాయలు కుంభకోణాలు చేస్తూ దేశాన్ని దోచుకుంటున్నారని బిఆర్ఎస్‌ను స్థాపించి జాతీయ స్థాయిలో ఎదుగుతున్న కెసిఆర్ కూతురు కవితపై అక్రమ కేసులు బనాయించారన్నారు. బిఆర్ఎస్ నాయకులపై అక్రమ కేసులు బనాయిస్తే



తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసి మందలపు కృష్ణకుమారి, మున్సిపల్ వైస్ చైర్మన్ వెంపటి పద్మ, వార్డు కౌన్సిలర్లు మేదర లలిత, వైస్ ఎంపిపి మల్లెల రాణి, రోజారమణి, మహ్మద్ ఇమ్రాన్‌ఖాన్, నలజాల శ్రీనివాసరావు, గంధం పాండు, సత్యవతి, సైదాబీ, ఉపేందర్, అభిదర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# కవిత అవినీతిపై చర్చను దారి మళ్లిస్తున్న బిఆర్ఎస్ నాయకులు

*కోదాడ టౌన్, మార్చి 11 ప్రభాతవార్త*

ప్రత్యేక తెలంగాణను సాధించుకోవడంలో తెలంగాణ భాష, యాస, పాత్ర ప్రాధాన్యతను మర్చిపోయి రెచ్చిపోతున్న బిఆర్ఎస్ నాయకులను చూస్తుంటే కన్నతల్లి లాంటి సొంత భాషనే మర్చిపోయేంత అహంకారం పట్టుకుందా అనిపిస్తుందని బిజెపి నియోజకవర్గ ఇంచార్జి కనగాల నారాయణ, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నూనె సులోచనలు శనివారం ఒక పత్రికా ప్రకటనలో ఆరోపించారు. బండి సంజయ్ అన్న మాటలను ఏదో మహిళా జాతికే అవమానం అన్నట్లు చిత్రీకరిస్తూ వీరు చేసే దొంగ నాటకాలు కోడిగుడ్డుపై ఈకలు పీకినట్టున్నాయి అనే సామెతలా ఉందని తెలియజేశారు. దొంగ సారా దందాలో ఇరికిన వాళ్లను జైలుకు పంపకుండా ముద్దు పెట్టుకుంటారా అని బండి సంజయ్ అనడం కాదు తెలంగాణ ప్రజానీకం మొత్తం అంటున్న మాట వాస్తవం కాదా అన్నారు. మెడికో ధరావత్ ప్రీతి నాయక్‌పై జరిగిన ర్యాగింగ్, సర్పంచ్ నవ్యపై ఎమ్మెల్యే రాజయ్య లైంగిక వేధింపులపై స్పందించని రాష్ట్ర మహిళా కమీషన్ చైర్మన్ సునీతా లక్ష్మారెడ్డి కవిత అవినీతిపై చర్చను దారి మళ్లించడం కోసం సంజయ్‌పై సుమోటో కేసు నమోదు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ఈ చిల్లర ప్రయత్నాలు మానుకుని మంచి మార్గంలో ప్రయాణించాలని హితవు పలుకుతూ బండిపై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తొప్పికొడతామన్నారు.

# నడిగూడెంలో తాగు నీటి సమస్య

## 20 రోజులుగా ఇబ్బందులు పడుతున్న జనం

## చోద్యం చూస్తున్న అధికారులు

*నడిగూడెం, మార్చి 11 ప్రభాతవార్త*

మండల కేంద్రమైన నడిగూడెంలో పలు వీధుల్లోని ప్రజలు తాగు నీటి సమస్యతో నానా అవస్థలు పడుతున్నారు. అధికారులకు తెలియపర్చినప్పటికీ స్పందన కొరవడిందని వాపోతున్నారు. మండల కేంద్రంలోనే ఈ రకమైన తాగు నీటి సమస్య ఉంటే మిగతా గ్రామాల పరిస్థితి ఎలా ఉందో అర్థం కాని పరిస్థితి నెలకొంది. నడిగూడెంలో రెండు మిషన్ భగీరథ ట్యాంకులు ఉన్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఒక ట్యాంకు నిరుపయోగంగా ఉండగా మరొక ట్యాంకు నుండి నీటి సరఫరా జరగని పరిస్థితి నెలకొంది. మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసుకుని చర్చించుకోవడం తప్ప సమస్య మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదు. పలు వీధుల్లో 20 రోజులుగా నీటి సరఫరా జరగకపోవడానికి కారణాలు లేకపోలేదు. విద్యుత్ మోటార్లు కాలిపోతుండడ ంతో ఎన్నిసార్లు మరమ్మత్తులు చేయించాలని గ్రామపంచాయితీ సిబ్బంది అంటున్నారు. మరమ్మత్తులు చేయించగానే ఒక్క రోజు పనిచేయగానే లోవోల్టేజి కారణంగా విద్యుత్ మోటార్ కాలిపోతుందని సిబ్బంది అంటున్నారు. 20 రోజుల వ్యవధిలో ఐదు పర్యాయాలు మరమ్మత్తులు జరిపించామని అయినప్పటికీ కొలిక్కి రావడం లేదని సిబ్బంది పేర్కొంటున్నారు. దీంతో తాగు నీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ మోటార్లను మరో ట్రాన్స్‌ఫార్మర్ పరిధిలోకి లైన్ మార్చితే తప్ప సమస్య పరిష్కారం కాదని వారు పేర్కొంటున్నారు. ట్రాన్స్‌కో అధికారులకు విన్నవించినప్పటికీ ఫలితం లేకుండా పోతుంది. దీంతో సమస్య ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. ఎండలు తీవ్రమవడంతో భూగర్భ నీటి మట్టాలు అడుగంటుతున్నాయి. ఇళ్లల్లో ఉన్న బావులు, బోర్లలో కూడా నీటి మట్టం తగ్గుతుంది. దీంతో ప్రజల ఇబ్బందులు పెరుగుతున్నాయి. మరో వార ం పది రోజులు గడిస్తే సమస్య జఠిలం కానుంది. మిషన్ భగీరథ ట్యాంకుల నుండి నీటి సరఫరా సక్రమంగా జరిగితే కొంత మేరకు ప్రజలు ఉపశమనం పొందనున్నారు. పరిస్థితులను గమనిస్తే ఇప్పట్లో భగీరథ ట్యాంకుల నుండి నీటి సరఫరా జరిగేలా కనిపించడం లేదు. ఎంతో మంది ఇళ్లకు ట్యాపులను ఏర్పాటు చేసుకుని నీళ్ల వస్తున్నాయా అనే విషయమై రోజు రెండు, మూడు సార్లు చూసుకోవాల్సి వస్తుంది. మండల కేంద్రంలో సంబంధిత శాఖ అధికారులు ఉన్నప్పటికీ పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి బోరు మరమ్మత్తులు జరిపించి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# మైనార్టీల సంక్షేమానికి పెద్ద పీట

*నడిగూడెం, మార్చి 11 ప్రభాతవార్త*



మైనార్టీల సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని విద్యాపరంగా మైనార్టీల అభివృద్ధికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నట్లు కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. మండలంలోని వల్లాపురం గ్రామంలో శనివారం ఉర్దూ పాఠశాలను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. మైనార్టీ గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పడుతుందన్నారు. వసతులతో కూడిన కార్పోరేట్ విద్యను అందిస్తుందన్నారు. మైనార్టీలంతా కెసిఆర్ వెంట ఉండాలన్నారు. మసీదుల నిరా ్మణానికి ప్రభుత ్వం నిధులు మంజూరు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మైనార్టీల రిజర్వేషన్లు పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి యాతాకుల జ్యోతి మధుబాబు, సర్పంచ్ చంద్రయ్య, మైనార్టీ నాయకులు అల్తాఫ్ హుస్సేన్, షఫీ, జానీ, మహ్మద్, ఇమామ్‌లు, మౌజమ్‌లు, టిఆర్ఎస్ నాయకులు ఈదయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు పంపిణీ


*మునగాల, మార్చి 11 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు శనివారం కస్తూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్, పరీక్షా ప్యాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యుత్‌శాఖ ఏఈ జిల్లా శంకర్ మాట్లాడుతూ మొదటిసారి పబ్లిక్ పరీక్షలు రాయబోతున్న పదవ తరగతి విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఎదుర్కోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. చదువు నేర్పిన గురువులకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కస్తూరి ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ బుక్స్, పరీక్షా ప్యాడ్లు అందజేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సునీత, జిల్లా సుధాకర్, శ్రీకాంతాచారి, దేవరశెట్టి నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

*డిండి, మార్చి 11 ప్రభాతవార్త*



తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బండి సంజయ్ వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక రాజీవ్‌గాంధీ చౌరస్తావద్ద నిరసన చేపట్టిన అనంతరం బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని, బేషరతుగా కవితకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచి మేకల సాయమ్మకాషన్న, ఎంపిటిసి2 బూషిపాక వెంకటమయ్య, మత్స్యసహకార సంఘం చైర్మన్ మేకల కాశన్న, బాదమోని శ్రీనివాస్‌గౌడ్, బలముల తిరుపతయ్య, కలీం, గుర్రం సురేష్, మేడమోని నిరంజన్, రషీద్, తండు శ్రీ ను, ఏ సోబు, రామస్వామి, ప్రమీల, జానకి, అనసూయ, కృష్ణమ్మ, రాములమ్మ, జయమ్మ, భూషిపాక అలివేలు, అన్వర్, వెంకట రమణ, బద్దెల తిరుపతయ్య పాల్గొన్నారు

# వికలాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ

*అనంతగిరి, మార్చి 11 ప్రభాతవార్త*

మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో శనివారం కోదాడ ఆర్టీసి డిపో వారి ఆధ్వర్యంలో వికలాంగులకు బస్‌పాస్‌లు అందజేశారు. ఈ పాస్ ద్వారా 50 శాతం రాయితీ టికెట్‌తో వికలాంగులు ఆర్టీసి బస్సులలో ప్రయాణం చేయవచ ్చని ఆర్టీసి అధికారులు తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామానికి కోదాడ ఆర్టీసి డిపో అధికారులు గ్రామానికి వచ్చి స్వచ్ఛంధంగా వికలాంగులకు బస్‌పాస్‌లు ఇవ్వడ ం సంతోషకరమైన విషయమన్నారు. వారికి గ్రామ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అన్ని రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్న దివ్యాంగులకు ఇంత బ్రహ్మాండమైన అవకాశాన్ని కల్పించినందుకు చక్కని అవకాశాన్ని ఉపయోగించుకుని అప్పుడప్పుడు ఆర్టీసి ప్రయాణాన్ని కొనసాగించాలన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రామినేని పవన్, ఆర్టీసి సిబబ ంది రవికుమార్, ఎస్ఎస్‌రావు, షేక్ అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కవితకు బహిరంగ క్షమాపణలు చెప్పాలి

*మునగాల, మార్చి 11 ప్రభాతవార్త*

బిఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవితకు బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని బిఆర్ఎస్ మండల నాయకులు వేమూరి సత్యనారాయణ అన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను ఉపసంహరించుకుని బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు. జాతీయ పార్టీకి రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న బండి సంజయ్ మహిళా ప్రజాప్రతినిధిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అభ్యంతరకరం, అవమానకరమన్నారు.

# మాజీ సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే చిరుమర్తి



**చిట్యాల రూరల్, మార్చి 11 ప్రభాతవార్త**

మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఆరూరి వీరయ్య గత కొద్ది రోజుల నుండి అనారోగ్యంతో భాదపడుతూ ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శనివారం ఆయనను పరామర్శించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం చేయించుకోవాలని సూచించారు. అండాలు మృతికి ఎమె మ్మెల్యే నివాళి: మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన లోడె అండాలు అనారోగ్యంతో మృతి చెందారు. శనివారం మృతదేహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. భాదిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు. అనంతరం ఆర్ధిక సహాయం అందజేశారు. ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకటరెడ్డి, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు ఆరూరి శ్రీశైలం, పెద్దకాపర్తి సర్పంచ్ మర్రి జలంధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మంకాల మచ్చేంధర్, మారె ్కట్ కమిటీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్, వార్డు సభ్యులు పైళ్ల రఘుమారెడ్డి, నాయకులు దేవిరెడ్డి సుధాకర్‌రెడ్డి, ఉంగరాల వెంకటేశ్వర్లు, బైకాని నాగరాజు, కూరాకుల విజయ్‌కుమార్, నాతి శ్రీనివాస్, బైకాని నర్సింహ, ఆరూరి ధనుంజయ, బొడ్డుపల్లి శ్రీనివాస్, దేవిరెడ్డి సందీప్‌రెడ్డి, గోలి శంకరయ్య, మద్దెపురం శ్రీశైలం, దేశబోయిన వెంకటేష్, మేడి స్వామి, ఆరూరి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మురుగు కాలువలు లేక కష్టాలు

**తీవ్రమవుతున్న మురుగు సమస్య**

**రోడ్లపై నిలుస్తున్న మురుగు నీరు**

**ఇబ్బందులు ఎదుర్కొంటున్న పాదచారులు,**





**చిట్యాల రూరల్, మార్చి 11 ప్రభాతవార్త**

గ్రామాల్లో మౌళిక సదుపాయాలు లేక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మురుగు కాలువల నిర్మాణం చేపట్టేందుకు నిధులు సమకూరక ఇబ్బందులు అన్నీ ఇన్ని కావు. చిట్యాల మండలంలోని పలు గ్రామాల్లో మురుగు నీటి వ్యవస్థ లేక వీధుల్లోనే పారుతూ ఖాళీ స్థలాల్లో ఇండ్ల మధ్యలో రోడ్ల మీద నిలిచిపోయి ఇబ్బందిగా మారుతుంది. చిట్యాల మండలంలోని 18 గ్రామపంచాయితీలు వీటికి అనుబంధంగా సుమారు ఐదు గ్రామాలు ఉన్నాయి. ఇందులో పలు గ్రామాల్లో మురుగు కాలువలు లేక ప్రజలు, కాలనీవాసులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మచ్చుకు కొన్ని సమస్యలు....మండలంలోని వెలిమినేడు గ్రామంలో మురుగు కాలువల నిర్మాణం జరగక పలు వీధుల్లోని రోడ్లపై మురుగు పారుతూ వీధులు చెరువులను తలపిస్తున్నాయి. పిట్టంపల్లి గ్రామంలోని నీటి శుద్ధి కేంద్రం వెనుక భాగంలో మురుగునీరు వెళ్లేందుకు కాలువలు లేకపోవడంతో చిన్నకాపర్తికి వెళ్లే మట్టి రోడ్డుపై నీరు పారడంతో గుంతలు ఏర్పడి బురదమయంగా మారాయి. అలాగే పలు వీధుల్లో నీరు రోడ్ల మీద ప్రవహిస్తోంది. దీంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నేరడ గ్రామం నుండి ఎలికట్టెకు వెళ్లే దారిలో మురుగు నీరు రోడ్డు మీద పారుతుంది. ఈ నీటిలో పందులు స్వైరవిహారం చేస్తుండడంతో దుర్వాసన వస్తుందని, దోమల బెడ ఎక్కువగా ఉండడంతో అనారోగ్యం బారిన పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. గుండ్రాంపల్లి గ్రామంలో పలు వార్డుల్లో మురుగు కాలువలు ఇండ్ల మధ్య మురుగు పారుతుండడంతో పాదాచారులు, గ్రామస్తులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతాం: అల్లూరి పద్మ, ఎంపీడీవో చిట్యాల(సిటిఎల్ 07) పలు గ్రామాల్లో మురుగు కాలువల నిర్మాణం జరగాల్సి ఉంది. దీంతో స్థానికులు ఇబ్బందులు ఎదుర్కొ ంటున్న మాట వాస్తవమే. ఆయా గ్రామాల సర్పంచ్‌లతో మాట్లాడి వీధులలో పారే మురుగు నీటికి ఇంకుడు గుంతలు నిర్మిస్తాం. సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నాం.

# పేదింటి ఆడపడుచులకు వరం కళ్యాణలక్ష్మీ


**మాడ్గులపల్లి, మార్చి 11 ప్రభాతవార్త:**



పేదింటి తెలంగాణ ఆడపడుచులకు వరం కళ్యాణలక్ష్మి, షాదిముబారక్ పథకాలని మాడ్గులపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కట్టా దామోదర్‌రెడ్డి అన్నారు. మాడ్గులపల్లి మండలం ఇందుగుల గ్రామానికి చెందిన ఇనుకుల పూలమ్మ, మజ్జిగపు దీపిక, మీసాల మానస, చింతపల్లి పరమేశ్వరీ, ఇండ్ల నాగమ్మ, పందిరి, రజితలకు కళ్యాణలక్ష్మి పథకం ద్వారా మంజూరైన ఒక్కొక్కరికి రూ.1,00,116ల విలువ గల చెక్కులను నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు పోకల రాజు, సూదిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, వెన్న శ్రవణ్‌రెడ్డి, కందిమళ్ల నరేందర్‌రెడ్డి, అప్పల మదు, ఇందుగుల గ్రామ బిఆర్ఎస్, బిఆర్ఎస్ ప్రధాన కార ్యదర్శి కామళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మృతురాలి కుటుంబానికి నగదు అందజేత

**చిట్యాల రూరల్, మార్చి 11 ప్రభాతవార్త**



చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామానికి చెందిన లోడె అండాలు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ జిల్లా నాయకులు అంతటి పారిజాత నర్సింహగౌడ్ శనివారం మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాడ సానుభూతి తెలిపారు. అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5 వేల నగదును ఆర్థిక సాయంగా అందజేశారు. ఆమె వెంట బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు కాటం సత్తయ్య, ఆంజనేయస్వామి దేవస్థానం మాజీ చైర్మన్ గోలి గణేష్, నాయకులు కర్నాటి అంజిరెడ్డి, అంశాల సత్యనారాయణ, కూరాకుల సురేష్, గోలి మహేష్, చెరుకు నాగరాజు, వీరమల్ల మల్లేష్, కంచుకొమ్ముల శివ, గోలి నరేష్, రూపని అజిత్, లోకబోయిన నర్సింహ, నూతి లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## కవిత కేసు ప్రజల్లోకి వెల్లకుండా ఉండేందుకే

**డిండి, మార్చి 11 ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి బిడ్డ, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ లిక్కర్‌స్కామ్‌లో ఇరికి తెలంగాణ రాష్ట్ర పరువు తీస్తే ఆ విషయం ప్రజలలోకి వెళ్ళకుండ ఉండాలనే ఉద్దేశంతోనే బిజెపి రాష్ట్రశాఖ అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్‌కుమార్‌పై అసత్య ఆరోపణలు చేస్తున్నారని దేవరకొండ బిజెపి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఎ.టి.కృష్ణ విమర్శించారు. ఈమేరకు శనివారం ఆయన డిండిలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌గారిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు.బిఆర్ఎస్ నాయకులు మన రాష్ట్ర మహిళా గవర్నర్‌ని తెలంగాణా సమాజం తలదించుకునేలా కౌశికిరెడ్డి మాట్లాడితే నిద్రలేవని బిఆర్ఎస్ మహిళా కార్యకర్తలు, మన తెలంగాణా రాష్ట్రంలోని సర్పంచ్ నవ్య నన్ను మా ఎమ్మెల్యే నన్ను లైంగికంగా వేధిస్తున్నాడు అని మీడియా ముందుకు వచ్చి మాట్లాడుతుంటే లేవని బిఆర్ఎస్ మహిళా కార్యకర్తలు, మన తెలంగాణా సమాజం తలదించుకునేలా లిక్కర్ స్కామ్ లో ఇరుక్కని ఈరోజు ఈడీ ఆఫీస్‌లోకి వెళ్లకముందు వరకి లేవని బిఆర్ఎస్ మహిళా కార్యకర్తలు ఇప్పుడే లేచి కేసులు పెడుతున్నారని విమర్శించారు. బిజెపి నేత బండి సంజయ్‌పై తప్పుడు కేసులను పోలీస్‌స్టేషన్‌లలో పెడితే ఊరుకునేది లేదన్నారు.

## బాలామృతంపై అవగాహన



**చిట్యాల, మార్చి 11 ప్రభాతవార్త**

శిశువు ఆరు నెలల నుండి పోషక విలువలతో కూడిన బలవర్ధకమైన ఆహారం బాలామృతం తినిపించాలని అవగాహన కల్పించారు. మున్సిపాలిటీలోని సంతోష్‌నగర్ కాలనీలో గల అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ దాడి అరుణ, ఎఎన్ఎం సరోజ, ఆశా కార్యకర్తలు లత, భాగ్య, ఆయా కోనేటి మమత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

**చిట్యాల, మార్చి 11 ప్రభాతవార్త**



మార్నింగ్ వాకింగ్‌లో భాగంగా చిట్యాల మున్సిపల్‌లో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పర్యటించారు. వార్డులలో ఉన్న ప్రజలను పలకరిస్తూ వాకింగ్‌ను కొనసాగించారు. వృద్ధులతో మాట్లాడుతూ ఫించన్ వస్తుందా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులలో పారిశుద్యం, నీటి సరఫరాపై ఆరా తీశారు. అనంతరం నాలుగవ వార్డులో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కమీషనర్ రామదుర్గారెడ్డి, వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, కౌన్సిలర్లు కోనేటి కృష్ణ, బెల్లి సత్తయ్య, జమాండ్ల జయమ్మ శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు వనమా వెంకటేశ్వర్లు, పొన్నం లక్ష్మయ్య, గుండెబోయిన సైదులు, మెండే సైదులు, గంటా శ్రీనివాసరెడ్డి, జిట్టా చంద్రకాంత్, జయారపు శివప్రసాద్, చిత్రగంటి ప్రవీణ్, ముబీన్, షీలా సత్యనారాయణ, రంగా, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## బండి సంజయ్‌ను వెంటనే అరెస్ట్ చేయాలి

**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 11 ప్రభాతవార్త**

ఎంఎల్‌సి కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా పట్టణ బిఆర్ఎస్ పార్టీ మహిళ విభాగం ఆధ్వర్యంలో స్థానిక ఇందిరాచౌరస్తాలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ ్ధం చేశారు.అనంతరం ఇందిరాచౌరస్తా నుండి శాంతిస్థూపం వరకు ర్యాలీ నిర్వహించి బండి సంజయ్‌పై కేసు నమోదు చేయాలని ఎస్ఐ వెంకటరెడ్డికి ఫిర్యాదు చేశారుపట్టణ బిఆర్ఎస్ మహిళ అధ్యక్షురాలు దొంతిరెడ్డి పద్మా రెడ్డి మాట్లాడుతూ మహిళలు అంటే గౌరవం లేని బిజెపి నాయకులు బండి సంజయ్ ంఎల్‌సి కవితపై చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, క్షమాపణ చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్టణ బిఆర్ఎస్‌పార్టీ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాధ్‌రెడ్డి, మున్సిపల్ వైస్ చైర ్మన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, కొమ్ము శ్రీను, గుండా ఫణికుమారి, నాయకులు బెల్లంకొండ అమర్, పండ్ల హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి అపూర్వ స్పందన



హుజూర్‌నగర్ మార్చి 11 ప్రభాతవార్త

తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆదేశానుసారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నిర్వహిస్తున్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని తెలుగుదేశం పార్టీ నాయకులు మండవ వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం మిర్యాలగూడ రోడ్డులోని రైస్ ఇండస్ట్రీస్ ఏరియాలో టి ఎన్‌టియుసి రా ష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి ప్ర చార కరపత్రాలను పంపిణీ చేశారు. పేదవానికి పక్కా భవనాలు నిర్మించడం, జనతావస్త్రాలను అందించడ ం, రెండు రూపాయలకే కిలో బియ్యం, అతి తక్కువ రేటుకే విద్యుత్ హార్స్‌పవర్ సౌకర్యాన్ని కల్పించి పేదవాని గుండె ల్లో తెలుగుదేశం పార్టీ నిలిచేలా పాలన చేశారన్నారు. తెలుగుదేశం పార్టీకి అభివృద్ధికి ప్రతి ఒక ్కరు కృషి చేయాలని పిలుపునిచా ్చరు. తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సభ్యత్వ నమోదు గేటురాయన్నారు. ఈ కార ్య క్రమంలో హుజూ ర్‌నగర్ పట్టణపార్టీ కన్వీనర్ కొమ్మగాని వెంకటేశ్వర్లు, గరిడేపల్లి మండలపార్టీ కన్వీనర్ కీసరి నాగయ్యముదిరాజ్, బిసిసెల్ రాష్ట్ర నాయకులు గుండు వెంకటేశ్వర్లు, మేకల వెంకటేశ్వర్లు, అమరారపు స్వరూప, కంకణాల రామయ్య, ములకలపల్లి నర్సి ంహారావు, వెంకటేష్, బోస్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం





నేరేడుచర్లటౌన్ మార్చి 11 ప్రభాతవార్త

జాగృతి మహిళ అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బిజెపి రాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్ అనుచిత వ్యా ఖ్యలకు నిరసనగా శనివారం సాయంత్రం నేరేడుచర్లలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేసి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, మార్కెట్ కమిటి చైర్మన్ నాగండ్ల శ్రీధర్, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,గ్రంధాలయ అభివృద్ధి కమిటి చైర్మన్ గుర్రం మార్కండేయ, చెరువు సంఘం చైర్మన్ పేరబోయిన వీరయ్య, సహకారం సంఘ చైర్మన్ అనంతు శ్రీనివాస్‌గౌడ్, కల్లూరు సర్పంచ్ పల్లెపంగు నాగరాజు, మండలయూత్ అధ్యక్షుడు నందిపాటి హి ందుజ, పట్టణ మహిళ అధ్యక్షురాలు కట్ట కళావతి, మాజీ మారె ్కట్ కమిటి చైర్మన్ వల్లంశెట్ల రమేష్‌బాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంజమూరి రాములు, జట్టి వెంకన ్న, కొమర్రాజు నరేష్, గంట సైదులు, గోపగానిమారయ్య గౌడ్, రూపాని ఉదయ్, శ్రీకాంత్, వేమూరి నారాయణ, సుదర్శన్, వెంకటరెడ్డి,గిరి, వెంకన్న, ఇంజమూరి శ్రీను, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకటరెడ్డి మరణం విచారకరం

## - మాజీ ఎమ్మెల్యే జూలకంటి



నేరేడుచర్లటౌన్ మార్చి 11 ప్రభాతవార్త

నేరేడుచర్ల మాజీ సర్పంచ్ కొణతం వెంకటరెడ్డి అనారోగ్యంతో మృతి చెందటం విచారకరమని మాజీ శాసన సభ ్యులు జూలకంటి రంగారెడ్డి విచారం వ్యక్తం చేశారు. ఆయన నేరేడుచర్లలో శనివారం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన మాజీ సర్పంచ్ కొణతం వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ప రామరి ్శంచిన సందర్భంగా మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో నేరేడుచర్ల గ్రామ సర ్పంచ్‌గా ఉన్న వెంకటరెడ్డి నేరేడుచర్లను అభివృద్ధిపథంలో పథంలో నడపడానికి సహకరించారని, పార్టీలు వేరైనప్పటికీ కమ్యూని స్టులతో స్నేహభావంగా మెలిగేవారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమి టి సభ్యులు కొదమగుండ్ల నగేష్, సిరికొండ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



గరిడేపల్లి మార్చి 11 ప్రభాతవార్త

గరిడేపల్లి మండలం కీతవారిగూడెంలో వివిధ కారణాల వలన అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న ఇరువురికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సహకారంతో మంజూరైన రూ.1 లక్ష 4 వేల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, కీతావారిగూడెం సర్పంచ్ కీతా జ్యోతి రామారా వులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ పిడమర్తి అంజి, మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి గుగులోతు శంకర్, బిసిసెల్ ప్రధాన కార్యదర్శి కీతా నాగరాజు, బిఆర్ఎస్ నాయకులు అనంద్‌బాబు, కేశగాని నాగయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టియు జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

గరిడేపల్లి మార్చి 11 ప్రభాతవార్త



భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా మహాసభలు ఈనెల 23న నిర్వహిస్తున ్నందున జయప్రదం చేయాలని శనివారం గరిడేపల్లిలో కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు కామళ్ల శ్రీను మాట్లాడుతూ భారత కార్మిక సంఘాల సమాఖ్య అనేక రంగాలలో పనిచేస్తున్న కార్మికుల హక్కుల కోసం పోరాడు తుందని పాలకవర్గ ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విదానాలపై కార్మికులను సంఘటిత పరు స్తూ పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. ఈ మహాసభలో కార్మికవర్గం అధికసంఖ్యలో పాల్గొని విజయవంతంచేయా లని కోరారు. ఈ కార్య క్రమంలో ఉమ, దీనారాణి, నాగమణి, ఇందిర, ఖాసింబేగం, నర స్సమ్మ, చిన్ని, ఉదయగిరి, వెంకటేశ్వర్లు, కనకారావు, గుండు నగేష్, భిక్షం, లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని పల్లెలల్లో ఫ్లెక్సీల చిచ్చు

# పోలీస్‌స్టేషన్‌కు చేరిన పంచాయతీ

వేములపల్లి, మార్చి 11 (ప్రభాతవార్త:



పచ్చని పల్లెల్లో రాజకీయ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చిచ్చుపెట్టి ప్రశాంత వాతావరణాన్ని భగ్నం చేస్తున్నాయి. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలో నాలుగు రోజుల పాటు జరిగిన శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వరస్వామి కళా ్యణోత్సవం, సల్కునూరు గ్రామంలో లక్ష్మినరసింహ స్వామి కళ్యానోత్సవం సందర్భంగా అధికార బిఆర్ఎస్ పార్టీ, ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నాయకులు వేరువేరుగా శుభాకాంక్షలు తెలియజేస్తూ పెద్దపెద్ద ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. కొంతమంది ఆకతాయిలు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలను చించి వేయడంతో కావాలనే అధికార పార్టీ నాయకులు తమ ఫ్లెక్సీలు చించి వేయించారని మండిపడుతున్నారు. ఈ విషయం కాస్త పోలీసులకు వరకు చేరడంతో సంఘటనకు కారణమైన నిందితులను గుర్తించి పల్లెల్లో ప్రశాంత వాతావరణానికి విఘాతం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టడంలో నిమగ్నమైయ్యారని సమాచారం.

# కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కమిటి చైర్మన్‌గా నిజాముద్దీన్

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 11 ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ కమిటి చైర్మన్‌గా నిజాముద్దీన్‌ను నియమించినట్లు శనివారం తెలిపారు. మండలపరిధిలోని లింగగిరి గ్రామానికి చెందిన ఎండి.నిజాముద్దీన్ సీనియర్ కాంగ్రెస్ నాయకునిగా పనిచేస్తూ కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి, ముస్లిం మైనార్టీ సమస్యల పరిష్కారానికి ఎంతగానో కృషి చేశారని, రెండవసారి కూడా ఏకగ్రీవంగా ముస్లిం మైనార్టీ చైర్మన్‌గా ఎంపి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించడం జరిగిందన్నారు. ఈసందర్భంగా నిజాముద్దీన్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన ఎంపి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోదాడ మాజీ ఎమ్మెల్యే పద్మావతి, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, రాష్ట్ర మైనార్టీ సెల్ చైర్మన్ సయ్యద్ సోహెల్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నలతోపాటు ఉమ ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ నాయకులు, మైనార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతర పోరాటం



హుజూర్‌నగర్ మార్చి 11 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా కార్మిక కర్షక రైతాంగ వ్యతిరేక విధానాలపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటాలు నిర్వహిస్తామని సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు నాగారపు పాండు అన్నారు. శనివారం స్థానిక సిపిఎం పార్టీ కార్యాలయంలో సిపిఎం మండల కమిటి సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 25, 26 తేదీలలో సూర్యపేట జిల్లాకేంద్రంలో జనచైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటిసభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, తంగెళ్ల వెంకటచంద్ర, చింతకుంట్ల వీరయ్య, పిన్నపురెడి ్డ వెంకటరెడ్డి,నూకల లక్ష్మినర్సమ్మ, భిక్షం, వెంకటయ్య, ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

# మానసిక ఒత్తిడికి లోనుకాకుండా విద్యార్థులు పరీక్షలకు రాయాలి

మఠంపల్లి మార్చి 11 ప్రభాతవార్త

విద్యార్థులు మొదటి నుండి ప్రణాళిక ప్రకారం చదివి పరీక్షల సమయంలో మానసిక ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాసినపుడే మెరుగైన ఫలితాలు వస్తాయని ఎంపిపి ముడావత్ పార వ్వతి అన్నారు. శనివారం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆమె హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ప్రణాళికబద్ధంగా చదవి మెరుగైన ఫలితాలు రాబట్టి తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు, చదువుకున్న పాఠశాల పేరు నిలబెట్టాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానానికి ఉపయోగించుకొని ముందుకెళ్లాలని, ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలంటే ఉపాధా ్యయులు సూచించిన విధంగా ప్రణాళిక ప్రకారం చదవాలని, కష్టపడి చ దివితే ఫలితాలు అద్భుతంగా ఉంటాయని ఆమె అన్నారు. పాఠశాలలో మౌలిక



సదుపాయాల కల్పనకోసంఎమ్మెల్యే సైదిరెడ్డి సహకారంతో కృషి చేస్తానని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ విజయకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌కు చేరిన ఇంటర్మిడియట్ ప్రశ్న పత్రాలు

తిరుమలగిరి 11 ప్రభాతవార్త

ఈ నెల 15 నుండి ప్రారంభం కానున్న ఇంటర్మిడియట్ ప్రశ్న పత్రాలు శనివారం తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయని పరీక్షల చీఫ్ సూపరిండెంట్ వేముల బాలరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తిరుమలగిరి మండలలంలోని రెండు పరీక్ష కేంద్రాలలో 886 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని తెలిపారు. ఇందులో మున్సిపాల్టీలోని మోడల్ స్కూల్లో అనంతారంలో పరీక్షలు రాస్తున్న మొదటి సంవత్సరం విద్యార్థులు 226, ద్వితియ సంవత్సరం విద్యార్థులు 325 మంది, తిరుమల సహకార జూనియర్ కళాశాల పరీక్షలు రాసే మొదటి సంవత్సరం విద్యార్థులు 139, ద్వితియ సంత్సరం విద్యార్థులు 138 మంది ఉన్నారని తెలిపారు. ఈ రెండు సెంటర్లలో పరీక్షలు



రాయడానికి విద్యార్థులకు ప్రశ్న పత్రాలు ముందస్తుగానే చేరుకున్నాయని తెలిపారు. ఆయన వెంట సి.హెచ్ లింగం, నవీన్ తదితరులు ఉన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

తిరుమలగిరి 11 ప్రభాతవార్త

బిఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్ దిష్టిబొమ్మను బిఆర్ఎస్ పార్టీ మహిళలు మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా వద్ద శనివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి నెమురుగొమ్ముల స్నేహలత మాట్లాడుతూ బిజెపి పార్టీ నాయకులకు మహిళలంటే గౌరవం లేదని అన్నారు. కేంద్రంలో ఉన్న నరేంద్ర మోడీ సర్కార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులను బెదిరించడానికి ఈడిని ప్రయోగిస్తున్నారని చెప్పారు. ఈడిలు వచ్చిన మోడీలు వచ్చిన మోడీ సర్కార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులను ఏమి చేయలేదన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండలశాఖ అధ్యక్షులు ఎస్.రఘునందన్‌రెడ్డి, మార్కెట్



కమిటి చైర్మెన్ కొమ్మినేని ప్రవంతి సతీష్‌కుమార్, నరోత్తంరెడ్డి, మాజీ ఎంపిపి కొమ్మినేని సతీష్‌కుమార్, కౌన్సిలర్లు ప్రియలత, జ్యోతి, సరళ, శ్రీలత, రాజ్యలక్ష్మి, సరిత, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం కొరకు ఉద్యమం

నాగారం 11 ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం అవకాశాల కొరకు ఉద్యమిస్తామని పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇందూర్ సాగర్ పిలుపునిచ్చారు. శనివారం నాగారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో ప్రగతి శీల యువజన సంఘం మహా సభలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగం విలయతాండవం చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో యువతి యువకులతో ర్యాలీ నిర్వహించి బిగి పిడికిలి జెండాను జిల్లా కార్యదర్శి కోసుకుంట్ల సైదులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎపిట్టియు జిల్లా కార్యదర్శి గంట నాగయ్య, ఏఐకెఎంఎస్



డివిజన్ అధ్యక్షులు సంపెట కాశయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు

మిర్యాలగూడ అర్బన్, మార్చి 11 ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సోప్రకేన్ ఇంగ్లీష్ ట్రైనర్, సోషల్ సర్వీస్ ఆర్గనైజర్ హమీద్ షేక్ పట్టణ స్థాయిలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలో ప్రథమ-అశ్రిత, ద్వితీయ-కె.ఐశ్వర్య, తృతీయ-సృజన, చిత్రలేఖనం పోటీలో లిటిల్‌ఫ్లవర్ హైస్కూల్‌కు చెందిన షేక్ సోలెహాఫరాన్జ్, ప్రథమ, నేతాజీ స్కూల్‌కు చెందిన మహేష్ ద్వితీయ స్థానంలో నిలిచారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలకు నల్లగొండ బిఆర్ఎస్ నాయకులు షేక్ మదార్ బహుమతులు అందజేశారు. శ్రీపతి శ్రీనివాస్, చంద్రయ్య పాల్గొన్నారు

# గుండెపోటుపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

మిర్యాలగూడ క్రైం, మార్చి 11 ప్రభాతవార్త



గుండెపోటుపై అందరికి అవగాహన అవసరమని మిర్యాలగూడ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శివాని విద్యాసంస్థల విద్యార్థుల అధ్వర్యంలో గుండెపోటుపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు మనిషి గుండెపోటుకు గురైనప్పుడు సిపిఆర్(కార్డియోపల్మనరీ రిస్కస్టేషన్)పై అవగాహన నిర్వహించారు. ప్రమాద పరిస్థితిలో ఉండే వ్యక్తిని రక్షించడానికి తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్, శివాని విద్యాసంస్థల యాజమాన్యం శ్యామ్‌సుందర్‌రెడ్డి , నాగలక్ష్మి, కౌన్సిలర్ ఉదయ్‌భాస్కర్, అశోక్, టిఆర్ఎస్ అధికారప్రతినిధి పిన్నబోయిన శ్రీనివాస్‌యాదవ్, ఎండి షోయబ్, నాగరాజు, ఫయాజ్, రాములు పాల్గొన్నారు.

# ఉరి వేసుకొని యువకుడి ఆత్మహత్య

నేరేడుచర్లటౌన్ మార్చి 11 ప్రభాతవార్త

నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని రామాపురం గ్రామంలో మేడె సతీష్ (28) అనారోగ్య కారణాలతో ఉరి వేసుకొనిపాల్పడినట్లు నేరేడుచర్ల ఎస్ఐ నవీన్‌కుమార్ తెలిపారు. సతీష్ అనారోగ్య కారణాలతో ఏమీ పనిచేయలేక పోవడంతో గృహంలో ఎవరులేని సమయంలో చీరెతో ఉరివేసుకొని మృతి చెందినట్లు తల్లి పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని శనివారం పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి పంపినట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇరువురు కుమారులున్నారు.

# పాఠశాల వజ్రోత్సవ సన్నాహక సమావేశం

గరిడేపల్లి మార్చి 11 ప్రభాతవార్త



గరిడేపల్లి మండలం పొనుగోడు జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం వజ్రోత్సవ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాలలో వజ్రోత్సవ ఉత్సవాల నిర్వహణపై చర్చించారు. ఈ సమావేశంలో రిటైర్ట్ జడ్జి మారోజు కాంతయ్య, సూర్యపేట మున్సిపల్ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ నాగయ్య, అప్పన్నపేట మాజీ సర్పంచ్ లింగనబోయిన రామకృష్ణ, కె.సైదులు తదితరులు పాల్గొన్నారు.

# బైక్‌ను ఢీ కొన్న టిప్పర్, తీవ్ర గాయాలు

మేళ్ళచెరువు మార్చి 11 ప్రభాతవార్త

మండలకేంద్రమైన మేళ్ళచెరువులో గల ముత్యాలమ్మ గుడి సమీపాన శనివారం రేవూరు నుండి మఠంపల్లి గురుకుల పాఠశాలకు మోటార్ సైకిల్‌పై చల్లా రమేష్, ఆయన భార్య మాల, కుమారుడు నిఖిల్ వెళుతుండగా మఠంపల్లి నుండి మేళ్లచెరువుకు వస్తున్న టిప్పర్ బైక్‌ను ఢీ కొట్టింది. రమేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. భార్య, కుమారుడికి స్వల్ప గాయాలయ్యాయి. హుజూర్‌నగర్ ప్రభుత్వ వైద్యశాలకు తరలించామని, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ సురేష్ యాదవ్ తెలిపారు.

# ఇంటింటా తెలుగుదేశం ప్రచారం

నేరేడుచర్లరూరల్ మార్చి 11 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం కల్లూరు గ్రామంలో ఇంటింటా తెలుగుదేశం పార్టీ ప్రచారాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పార్లమెంట్ నియోజకవర్గ ఇంఛార్జ్ ఇంజమూరి వెంకటయ్య మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ తిరిగి ప్రజల మద్దతును పొందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొడాలి రవికుమార్ చౌదరి, పచ్చిపాల వెంకన్నయాదవ్, సిరికొండ కోటయ్య, ఎడవెల్లి వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నాయకుడు నందమూరి కోటేశ్వరరావు వర్ధంతి



నేరేడుచర్లరూరల్ మార్చి 11 ప్రభాతవార్త

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్న గ్రామానికి చెందిన నందమూరి కోటేశ్వరరావు వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీకి ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈనెల 17నుండి29వరకు జనచైతన్య యాత్రలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈనెల 26న నేరేడుచర్లలో జనచైతన్యయాత్రను సభను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యుడు కొదమగుండ్ల నగేష్, మండలకార్యదర్శి సిరికొండ శ్రీనివాస్, మర్రి నాగేశ్వరరావు, కుంకు తిరపతయ్య, నందమూరి బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

మిర్యాలగూడ క్రైం, మార్చి 11 ప్రభాతవార్త

బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు నిరసిస్తూ శనివారం బిఆర్ఎస్ మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు, మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన చేపట్టారు. బండి సంజయ్ దిష్టిబొమ్మను ఊరేగించి రాజీవ్‌చౌక్ వద్ద దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నోరు అదుపులో పెట్టుకోవాలని హెచ్చరించారు. మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని ఖబడ్దార్ సంజయ్ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా విభాగం నాయకులు, కార్యకర్తలు తదితరులు





పాల్గొన్నారు.

బంగారుగడ్డలో..తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు పిలుపు మేరకు శనివారం మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ వద్ద మున్సిపల్ వైస్‌చైర్మన్ కుర్రా కోటేశ్వర్‌రావు, 30వ వార్డు కౌన్సిలర్ కుర్రా చైతన్య, 29వ వార్డు కౌన్సిలర్ జావిద్‌ల ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం బిఆర్ఎస్ శ్రేణులు సంజయ్‌కి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సంజయ్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ వెంటనే క్షమాపణలు చెప్పాలని

# వారబంధి ఎత్తివేసి చివరి భూములకు నీరందించాలి

## - కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు నర్సిరెడ్డి

మిర్యాలగూడ రూరల్, మార్చి 11 ప్రభాతవార్త

నాగార్జునసాగర్ ఎడమకాల్వ నీటి విడుదలలో వారబంది ఎత్తి వేయాలని కిసాన్‌సెల్ జిల్లా అధ్యక్షులు, కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. శనివారం స్థానిక రాజీవ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నీటి విడుదలలో వారబంది పాటిస్తే ఆయకట్టు ప్రాంత రైతులు, చివరి భూముల రైతులకు నీరందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఖమ్మం జిల్లా పాలేరు ప్రాంత వాసుల కోసం ఎమ్మెల్యే భాస్కర్‌రావు సాగర్ నీటిని అక్కడకు తరలిస్తున్నారని ఆరోపించారు. ఈ ప్రాంత రైతుల అభివృద్ధి సంక్షేమం దృష్ట్యా వారబంధి



ఎత్తివేసి చివరి భూములకు నీరందించాలన్నారు. ఈ కార్యక్రమంలో చిరుమర్రి కృష్ణయ్య, కాంతారెడ్డి, సురేందర్‌రెడ్డి, బసవయ్యగౌడ్, శ్రీనివాస్, సలీమ్,జోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ కవితకు క్షమాపణ చెప్పాలి

త్రిపురారం, మార్చి 11 ప్రభాతవార్త

భారత జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవితపై బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ మండలకేంద్రంలో శనివారం ఎఎంసి చైర్మన్ మర్ల చంద్రారెడ్డి , పార్టీ మండల అధ్యక్షురాలు మాదా ధనలక్ష్మి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అంతకు ముందు బండి సంజయ్ దిష్టిబొమ్మను టిఆర్ఎస్ శ్రేణులు, మహిళలు ఊరేగింపుగా తీసుకొని దహనం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాజ్యాంగ పదవిలో ఉన్న ఎమ్మెల్సీ కవితను అదే రాజ్యాంగ పదవిలో ఉన్న సంజయ్ అవమానించడం మహిళలందరు ఖండిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఫామోజు వెంకటాచారి,నాయకులు రామచంద్రయ్య,జాన య్య, మహిళా మండల పార్టీ కార్య దర్శి వనజ, శంకర్, లలిత, సాయమ్మ, మాదా వెంకటేశ్వర్లు, అలివేలు, జానమ్మ పాల్గొన్నారు.



# సాగర్ గురుకులంలో ఘనంగా 35వ వార్షికోత్సవ వేడుకలు

నాగార్జునసాగర్, మార్చి 11 ప్రభాతవార్త:

జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల పాఠశాల 35వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నల్లగొండ జిల్లా బీసీ గురుకుల రీజనల్ కోఆర్డినేటర్ షకీనా హాజరై జ్యోతి ప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు టీచర్ల బోధనపై ఆధారపడి ఉందని వారు అందించిన విద్యను విద్యార్థులు పూర్తిస్థాయిలో కష్టపడి చదివి ఈ పాఠశాల కళాశాలలకు ఎనలేని కీర్తి ప్రతిష్ట తెచ్చిపెట్టాలన్నారు. రాబోయే భవిష్యత్తుకు పునాది వేయాలని 35 సంవత్సరాల కాలంలో దేశ దేశాలలో నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాల కళాశాలల పేరు తరతరాలకు గుర్తుండిపోయేలా అన్ని రంగాల్లో రాణిస్తున్న విద్యార్థులకు ఆమె అభినందనలు తెలిపారు. అనంతరం పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్



రజనీకాంత్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. రేపటి తరానికి మీరే ఆదర్శం అని అన్నారు. విజయపురి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ నాగరాజు, పూర్వ ప్రిన్సిపాల్ మాదవ్‌రెడ్డి, చక్రపాణి, గోపాల్, శివాజీరాజ్ పాల్గొన్నారు.

# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

చందంపేట,మార్చి11,ప్రభాతవార్త:

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా చందంపేట మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు.మహిళలను గౌరవించడం తెలియని అధ్యక్షుడంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శనివారం బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.




# బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం

దేవరకొండ,మార్చి11,ప్రభాతవార్త:



తెలంగాణ మహిళా సమాజాన్ని కించపరిసేనత మహిళలు ఊరుకోరని దేవరకొండ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఎమ్మెల్సీ కవితపై బండి సంజయ్ చేసిన అనుచితవ్యాఖ్యలకు నిరసనగా శనివారం దేవరకొండలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, మహిళలు బండి సంజయ్ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలను గౌరవించలేని దౌర్భాగ్య స్థితిలో బిజెపి ఉందని,వారు చేసే అన్యాయాలను ఎదిరిస్తే కేసులు పెడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపికి రాష్ట్రంలో రోజురోజుకు ఆధరణ తగ్గుతున్నందున రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ,రాష్ట్రంలో అల్లర్లు సృష్టించడమే బండి సంజయ్‌కు ఉన్నపని అన్ని అన్నారు. బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని, తెలంగాణ మహిళ సమాజాన్ని కించపరిస్తే మహిళలు చెప్పుతో కొడతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపిపి నల్లగాసు జాన్ యాదవ్, మహిళా అధ్యక్షురాలు చెరుపల్లి జయలక్ష్మి, పొన్నబోయిన భూదేవి సైదులు, తస్కిన్ సుల్తానా, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులుహన్మంత్ వెంకటేష్‌గౌడ్, వైస్ చైర్మన్ రహత్ అలీ, వేముల రాజు, బొడ్డుపల్లి కృష్ణ,మహిళలు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నరు.

# కేసిఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

బీబీనగర్, మార్చి 11 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం రహీంఖాన్‌గూడ గ్రామంలో భువనగిరి శాసన సభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి ఆదేశానుసారం గ్రామ సర్పంచు, మహిళా సంఘాల ఆధ్వర్యంలో సిఎం కేసిఆర్ చిత్ర పటానికి శనివారం పాలాభిషేకం నిర్వహించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు తీసుకున్న మహిళలకు రూ.750 కోట్ల రుణాలు వడ్డీ మాఫీ చేసి మహిళలను ఆర్థికంగా పైకి తీసుకురావాలన్నదే సిఎం కేసిఆర్ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు మంచాల రవికుమార్, వార్డు సభ్లుయు మంచాల రాజేశ్వర్, బిఆర్ఎస్ నాయకులు కునోజు నర్సింహాచారి, గ్రామస్తులు నోముల రామిరెడ్డి, పంజాల బాలరాజు, సంఘ బంధం అధ్యక్షురాలు కడమంచి నిర్మల, విఓఎ పిట్ట సుజాత, ఆశా వర్కర్ కునోజు రాజ్యలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు తదితరులున్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారిన వేళ

బీబీనగర్, మార్చి 11 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం అన్నంపట్ల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డిఇఓగా నిరుడి మనోహర్, ఎంఇఓగా చింతల నేహాశ్రీ, ప్రధానోపాధ్యాయులుగా నిరుడు రాహుల్, ఉపాధ్యాయులుగా యశ్వంత్, మధుశ్రీ, అక్షయ, తులసి, అర్జున్, స్వాతిక, శిరీషలు వ్యవహారించారు. ఈ కార్యక్రమంలో ఎలుగు లింగయ్య యాదవ్, ఉపాధ్యాయులు సంధ్యారాణి, విజయలక్ష్మి, హారతి, ప్రభాకర్‌రెడ్డి తదితరులున్నారు. చిన్నరావులపల్లిలో..బీబీనగర్ మండలం చిన్నరావులపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠవాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనపర్చిన వారికి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆల్వ భాస్కర్‌రెడ్డి, ఉపాధ్యాయులు పద్మావతి తదితరులున్నారు.

# చింతపల్లి ఎస్ఐ రమేష్ బదీలిపై సర్వత్రా చర్చ



**చింతపల్లి,మార్చి11,ప్రభాతవార్త:**

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని చింతపల్లి పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న ఎస్ఐ.రమేష్‌ను ఉన్నపలంగా విఆర్‌కు బదిలీ చేయడంపై మండల వ్యాప్తంగా చర్చకు తెరలేపింది. ఇటీవలే తీదేడు సర్పంచ్ కాయితి జితేందర్‌రెడ్డి (కాంగ్రెస్) విషయంలో బిఆర్ఎస్ పార్టీకి అనుకూలంగా పనిచేయకుండా జరిగిన విషయంపై సమగ్ర విచారణ జరిపి ఇద్దరికీ న్యాయం చేసినందుకు చింతపల్లి బిఆర్ఎస్ నాయకులకు కంటగింపుగా మారింది.అధికార పార్టీలో ఉన్నప్పటికీ తమకు ఎస్ఐ సహకరించలేదని మండల నాయకగణం దేవరకొండ ఎమ్మెల్యేతో మొరపెట్టుకున్నట్లు సమాచారం. దీంతో మా పార్టీ నాయకులకు వత్తాసు పలకకుండా , తమ పార్టీ నాయకుల,కార్యకర్తల మనోభావాలు దెబ్బతినేలా డ్యూటీ సక్రమంగా చేస్తావా అని కోపం పెంచుకుని సదరు అధికార పార్టీ నేతలు నిస్వార్థంగా విధులు నిర్వహించిన ఎస్ఐ రమేష్‌ను బదిలీ చేశారనే



ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలనిచూసే అధికారులకు ఇలాంటి పనిష్మెంట్ ఉంటుందని చెప్పకనే చెప్పారనే చర్చ జరుగుతోంది. ఎస్ఐ రమేష్ స్థానంలో చింతపల్లి మండల నూతన ఎస్ఐగా బాలకృష్ణ బాధ్యతలు చేపట్టారు. అన్ని శాఖల అధికారులు తమకు అనుకూలంగా ఉంటూ తాము చేసే అక్రమాలకు వత్తాసు పలికే అధికారులను నియమించుకుంటూ వుంటే ఇక స్థానిక ప్రజల పరిస్థితి ఎంటని ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. అధికారులను స్వతంత్రంగా పనిచేసుకోనిస్తేనే ప్రజా స్వామ్యం బ్రతికి బట్టకడుతుందని , లేదంటే నియంతృత్వం రాజ్యమేలుతుందని మండల ప్రజలు వాపోతున్నారు. అధికార పార్టీ ధర్పానికి బదిలీ అయిన ఎస్ఐ రమేష్ మాడుగులపల్లి నుండి వచ్చి చింతపల్లిలో కేవలం 8నెలలే విధులు నిర్వహించడం గమనార్హం.ఎస్ఐ బదిలీపై నిరసన వ్యక్తం చేసిన ఎంఆర్‌పిఎస్ ధళిత సంఘాల నాయకులు:ధళిత ఎస్ఐని ఉన్నపలంగా విఆర్‌కు బదిలిచేయడం పట్ల ఎంఆర్‌పిఎస్ , ధళిత సంఘాల ఆధ్వర్యంలో ఆ సంఘం నాయకులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి వింజమూరి కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ అధికారపార్టీ వారికి అనుకూలంగా వ్యవహరించలేదని నిజాయితిగల అధికారిని బదిలీ చేయడం బిఆర్ఎస్ పార్టీ అహంకారం , అధికారదర్పానికి నిదర్శనమని, వెంటనే రీకాల్ చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలకు సేవలందిస్తూ, నిజాయితిగా నిక్కచ్చిగా వ్యవహరించే అధికారులకు బదిలీవేటు తప్పదా అంటూ ప్రశ్నించారు.ఇకనైనా తమ తీరు మార్చుకోవాలని న్యాయం ఎదుట అందరూ సమానులేనని గుర్తించాలని అన్నారు. ఎస్ఐ బదిలీపట్ల అసంతృప్తి వ్యక్తంచేసిన సర్పంచ్‌చింతపల్లి మండలంలో శాంతి బధ్రలను కాపాడుకుంటూ ఎలాంటి ఆసాంఘిక కార్యక్రమాలు జరుగకుండా నిశ్వార్థంతో ఫ్రెండ్లీ పోలీస్‌గా విధులు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి సత్వర న్యాయం చేస్తూ ఎస్ఐ రమేష్ నిర్వర్తించారని, అలాంటి అధికారిని బదిలీ చేయడం సరికాదని చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి అన్నారు.

# జోరుగా కొమ్మాయిగూడెంలో కల్తీపాల దందా

## అడ్డంగా దొరికినా కిమ్మనని సంబంధిత అధికారులు

## బాద్యులపై చర్యలు తీసుకోవాలంటున్న గ్రామస్తులు



**రామన్నపేట, మార్చి11 ప్రభాతవార్త**

"కాదేది కల్తీకి అనర్హం" అన్న చందంగా చివరికి పసిపిల్లలు, వృద్ధులు తాగే పాలను కూడా కల్తీ చేయడం పరమ దుర్మార్గమైన చర్యని అందరికీ అనిపించినా ఇక్కడి వారికి ఇవేవి పట్టవనే చెప్పాలి. పూర్తి వివరాల ప్రకారం మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో ఉన్న పాల ఉత్పత్తిదారుల సంఘంలో కల్తీపాలు వస్తున్నట్లు పలువురు గ్రామస్తులు పాలకేంద్రం కార్యదర్శి బండ నర్సిరెడ్డిలు రెండు రోజులు క్రితం గుర్తించినట్లు సమాచారం. సంఘటనకు సంబందించిన విషయాలను వారిని అడుగుగా అసలు విషయాలు వెలుగులోకి వచ్చాయి. గ్రామానికి చెందిన మధుసూధన్‌రెడ్డి అనే వ్యక్తి గత ఆరునెలలుగా ప్రతీ రోజు ఉదయం 25లీటర్ల పాలను, సాయంత్రం 25లీటర్ల పాలను పాలకేంద్రానికి విక్రయిస్తున్నాడని, అతను పోసేపాలల్లో కల్తీ జరుగుతున్నట్లు కొందరు గ్రామస్తులు అనుమానంతో చిట్యాలలోని పాలశీతలీకరణ కేంద్రంలోని సంబంధిత అధికారులకు ఈ నెల 9న ఫిర్యాదు చేయగా వారు ఆ పాలను పరీక్షించి కల్తీ జరిగినట్లుగా నిర్ధారించి ఆ పాలను పారబోయించి చర్యలు తీసుకోకుండా చేతులు దులుపుకున్నట్లుగా స్థానికులు ఆరోపిస్తున్నారు. జరిగేది ఇంతేకదా అనుకున్న సదరు కల్తీ వ్యాపారి మరుసటి రోజైన ఈ నెల 10న సాయంత్రం 25లీటర్ల పాలను గ్రామంలోని పాలకేంద్రానికి తీసుకొని రావడంతో కేంద్రంలోని కార్యదర్శి, అక్కడే ఉన్న మరికొందరు పాలను పరీక్షించగా మళ్ళీ కల్తీచేసిన పాలనే తీసుకొచ్చాడని నిర్ధారించి మదుసూదన్‌రెడ్డిని చివాట్లు పెట్టి తిప్పిపంపినట్లు తెలిసింది. సమాచారం తెలుసుకున్న ప్రభాతవార్త సంఘటన జరిగిన పాలకేంద్రానికి వెళ్ళి అక్కడున్న వారిని వివరాలు అడుగగా విస్తుపోయే విషయాలు బయపెట్టారు. గత ఆరునెలలుగా పాలను కేంద్రానికి ఆ పాలవ్యాపారి విక్రయిస్తున్నట్లు అతడు వ్యవసాయంలో వాడే యూరియా, బట్టలసోడా, ఇతర రసాయనాలతో ఈ పాలను తయారు చేసి కేంద్రానికి విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఈ పాలను గ్రామంలోని పసిపిల్లల నుండి మొదలుకుని వృధ్ధుల వరకు తాగుతున్నారని ఈ విషపు పాలతో వారి ఆరోగ్యం ఎమైపోతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు మొక్కుబడి చర్యలు కాకుండా భాద్యులపై కఠిన చర్యలు తీసుకుని ఇలాంటి కల్తీ వ్యాపారాలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## జాగృతి మహిళా అధ్యక్షురాలుపై అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం

**ఆలేరు, మార్చి 11, ప్రభాతవార్త:**

బీజేపీ రాష్ట్ర అద్యక్షులు బండి సంజయ్ చేసిన జాగృతి మహిళా అద్యక్షరాలు కవితపై అనుచిత వ్యాఖ్యలను మహిళాలోకం తీవ్రంగా ఖండిస్తుందని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ మండిపడ్డారు. శనివారం పట్టణ కేంద్రంలో ప్రతి శనివారం జరిగే ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ కోసం మహిళలను ఉద్యమంలో మమేకం చేసిన గొప్ప నాయకురాలని బీఆర్ఎస్ పార్టీ నాయకులను ఈడీఐబీ సీబీఐ కేసులను దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని మండిపడ్డారు. అనంతరం స్థానిక రైల్వే గేట్ ఆరవణంలో మహిళా పట్టణ అద్యక్షులు సిస మహేశ్వరి ఆధ్వర్యంలో బండి సంజయ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఇద్రిస్ కి బండి సంజయ్‌పై



కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. కౌన్సిలర్ మోర్చాల సునీత, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చింతకింది చంద్రకళ, కోఆప్షన్ సభ్యులు బింగి లతా, మొరిగాడి ఇందిరా, మొరిగాడి భాగ్య, రేణుక, బీఆర్ఎస్ పట్టణ అద్యక్షులు పుట్ట మల్లేష్, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, కుండే సంపత్, పూల శ్రవణ్, వెంకటేష్, దొంతుల ఎల్లేష్ పాల్గొన్నారు.

# దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**బీబీనగర్, మార్చి 11 ప్రభాతవార్త**



బీబీనగర్ మండల ప్రజలు గ్రామాల్లో చోటు చేసుకుంటున్న తరచు దొంగతనాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ సైదులు కోరారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ దొంగతనాలు తరచుగా జరుగుతున్న నేపథ్యంలో గ్రామాల్లో వృద్దులు ఒంటరిగా ఉంటున్న మహిళలు జాగ్రత్తగా ఉంటూ ఎవ్వరైనా గుర్తు తెలియని వ్యక్తులు, అనుమానిత వ్యక్తులు వచ్చి డోర్ కొట్టినట్టినా ఎట్టి పరిస్థితుల్లో డోరు తీయకుండా పక్కవారికి గానీ, పోలీసులకు గాని, 100కు డయల్ ద్వారా సమాచారం అందించాలన్నారు. గ్రామానికి కొత్త వ్యక్తులు గాని, గుర్తు తెలియని వ్యక్తులు గానీ వచ్చి ఏదైనా సమాచారం అడిగడినప్పుడు వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. గ్రామాల్లోకి నెంబర్ ప్లేట్లు లేకుండా ఉన్న బైకులపై వచ్చి హెల్మెట్ పెట్టుకుని, మాస్కు ధరించి అనుమానాస్పదంగా తిరిగినట్లైతే వెంటనే పోలీసుకలు సమాచారం అందించాలన్నారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో ఎవ్వరు కూడా ఆరు బయటగాని, బిల్డింగ్‌పైన గాని విలువైన ఆభరణాలు ధరించి పడుకోకూడదన్నారు. అనుమానిత వ్యక్తులపై తమ నెంబర్ 9440795647కు ఫోన్ చేసి తెలపాలని ఆయన కోరారు.

## ఘనంగా నృసింహుని నిత్య కళ్యాణం

**మఠంపల్లి మార్చి 11 ప్రభాతవార్త**



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి క్షేత్రంలోని శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శనివారం ప్రత్యేకపూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాలలో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. అనంతరం స్వామివారి గరుడ వాహన సేవ కార్యక్రమాన్ని గ్రామంలో కన్నులపండువగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట ్టపల్లిరావు, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు,పద్మనాభాచార్యులు,బదరీనా రాయణచార్యులు,లక్ష్మినర్సింహ మూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సిపిఎం జిల్లా విస్తృత స్థాయి సమావేశాలను జయప్రదం చేయండి

**చౌటుప్పల్, మార్చి 11 ప్రభాతవార్త**



యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం పార్టీ జిల్లా స్థాయి విస్తృత సమావేశం ఈ నెల 13న స్థానిక గట్టు శ్రీరాములు ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడం జరుగుతుందని సిపిఎం మండల కార్యదర్శి గంగదేవి సైదులు తెలిపారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఈ సమావేశాలకు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చేరుపల్లి సీతారాములు ముఖ్య అతిథిగా హాజరు కానున్నారని, రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించడం జరుగుతుందన్నారు. జిల్లా, మండల, గ్రామశాఖల నాయకులు హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.